# 30పడకల భవన నిర్మాణ పనులు త్వరగా చేపట్టండి

**-అధికారులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశం**

ఆసుపత్రిలోని పేషెంట్లతో మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**హైదరాబాద్,ఏప్రిల్ 2,ప్రభాతవార్త:** అంబర్‌పేట పట్టణ సామాజిక ఆరోగ్య కేంద్రంలో 5 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న 30 పడగల ఆసుపత్రి భవన నిర్మాణ పనులను త్వరగా చేపట్టాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. బుధవారం అంబర్‌పేట్ ఎంసిహెచ్ కాలనీలోని పట్టణ సామాజిక ఆరోగ్య కేంద్రంలో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య సేవలు కోసం ఆసుపత్రికి వచ్చిన గర్భిణీలతో ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా ఉన్నాయి బాగున్నాయా అని అడిగి తెలుసుకున్నారు.ఆస్పత్రిలో డయాలసిస్ సెంటర్, ఇంజక్షన్ రూమ్ తనిఖీ చేసి రిజిస్టర్‌లను పరిశీలించారు. అనంతరం ఆస్పత్రి ఆవరణలో ఐదు కోట్ల రూపాయలే వ్యయంతో నూతనంగా నిర్మించిన 30 పడగల ఆసుపత్రి భవన నిర్మాణ పనులను త్వరగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆవరణలో ఉన్న చెట్లను వేరే చోటికి తరలించాలని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్‌ను సూచించారు. ఆస్పత్రి ప్రక్కన గల భవన యజమానులు ఆస్పత్రి ఆవరణలో చెత్త వేసే వారిపై పెనాల్టీ వేయాలని, వినకపోతే క్రిమినల్ కేసు నమోదు చేయాలని అధికారులు ఆదేశించారు. ఆసుపత్రిలో ఉన్న ఆక్సిజన్ ప్లాంట్ పనిచేసేలా చూడాలని డిసిహెచ్ ఎస్‌కు సూచించారు. అలాగే ఆసుపత్రికి కావలసిన పరికరాల గురించి ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులకు తెలిపారు. ఆస్పత్రిలో సానిటేషన్ మెరుగ్గా ఉండెలా జిహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు.

ఈకార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి, డిసిహెచ్ఎస్ రాజేందర్, ఆర్డీవో రామకృష్ణ, డిఈఈ జగదీష్ ప్రసాద్, శివ ప్రసాద్, మెడికల్ ఆఫీసర్ దక్షిని, రేంజ్ ఆఫీసర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

# 400 ఎకరాల భూములను హెచ్‌సియుకే ఇవ్వాలి

**-సిపిఎం నాయకుల అక్రమ అరెస్టులను ఖండించండి : సిపిఎం**
**- ఆర్టీసీ క్రాస్ రోడ్స్ వద్ద నిరసన**




ఆర్టీసీ క్రాస్ రోడ్స్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించిన దృశ్యం

**చిక్కడపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** హెచ్.సి.యు. కు చెందిన 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పే ప్రయత్నాలను సిపిఎం పార్టీ ఖండిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ నిన్న హెచ్.సి.యు. వద్ద నిరసన వ్యక్తం చేస్తుండగా. సిపిఎం రాష్ట్ర నాయకులను అక్రమ అరెస్టులను చేయటం జరిగింది. దీనిని నిరసిస్తూ ఈరోజు సిపిఎం పార్టీ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో ఆర్టీసీ క్రాస్ రోడ్స్ వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ నిరసన ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్యే నంద్యాల నరసింహారెడ్డి గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ భూములను అమ్మటం ద్వారా ఆర్థిక వ్యవస్థను నడపాలని భావించడం తీవ్ర అభ్యంతరకరమని వెంటనే అటువంటి ప్రయత్నాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. హెచ్.సి.యు కొరకు కేటాయించబడిన భూములలో 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పాలని చేస్తున్న ప్రయత్నాలను సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని, ఆ ప్రయత్నాలను ప్రతిఘటిస్తామని, ఆ భూములను రాష్ట్ర ప్రభుత్వం బేషరతుగా వెంటనే సెంట్రల్ యూనివర్సిటీకి అప్పజెప్పాలని డిమాండ్ చేశారు. తమ యూనివర్సిటీ భూములను కాపాడుకునేందుకు విద్యార్థులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి సిపిఎం పార్టీ పూర్తి మద్దతును తెలియజేస్తున్నదనీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ప్రయోగిస్తూ, అక్రమ కేసులను బనాయించి, ఉద్యమాన్ని అణిచివేయాలని ప్రయత్నిస్తున్నదని, ఇటువంటి అణిచివేతను ప్రతిఘటించి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్తామని నరసింహారెడ్డి గారు తెలియజేశారు.సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు రి. వెంకటేష్ గారు మాట్లాడుతూ హెచ్.సి.యు భూములను కాపాడుకునేందుకు స్థానిక విద్యార్థి సంఘం వీరోచితంగా పోరాడుతున్నదని, సిపిఎం పార్టీ వారి పోరాటానికి అండగా నిలుస్తుందని తెలియజేశారు. హెచ్.సి.యు భూములను హెచ్.సి.యు కే అప్పజెప్పాలని డిమాండ్ చేస్తూ ప్రజాస్వామ్యయుతంగా, శాంతియుతంగా ధర్నా చేస్తున్న సిపిఎం రాష్ట్ర నాయకులను అక్రమంగా అరెస్టులు చేయటాన్ని వెంకటేష్ గారు ఖండించారు. ఇటువంటి అణచివేత చర్యల ద్వారా ఉద్యమాలను ఆపలేరని, ఇప్పటికైనా తప్పును గ్రహించి, సవరించుకొని 400 ఎకరాల హెచ్.సి.యు. భూములను వెంటనే సెంట్రల్ యూనివర్సిటీకి అప్పజెప్పాలని విజ్ఞప్తి చేశారు. సిపిఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంటర్ సిటీ కమిటీ కార్యదర్శి ఎం. వెంకటేష్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరానికి తలమానికంగా సెంట్రల్ యూనివర్సిటీ ఉన్నదని, అటువంటి ప్రతిష్టాత్మక యూనివర్సిటీ హైదరాబాద్ నగరానికి పర్యావరణ కేంద్రంగా కూడా ఉండటం గర్వకారణం అని అన్నారు. పర్యావరణానికి విఘాతం కలిగిస్తూ 400 ఎకరాలలో భూమి చదును చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ చర్యలను ఖండించారు. ప్రభుత్వం వెంటనే ఆ భూమి నుండి వైదొలగాలని, పర్యావరణ విధ్వంసాన్ని ఆపాలని లేనియెడల ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్. అరుణ జ్యోతి, నగర కార్యదర్శివర్గ సభ్యులు ఎం. శ్రీనివాసరావు, ఎం.మహేందర్, కే.ఎన్ రాజన్న, ముషీరాబాద్ జోన్ కార్యదర్శి ఆర్.వెంకటేష్, జే. కుమారస్వామి, జి. కిరణ్, జి.నరేష్, అశోక్, జావేద్ తదితరులు పాల్గొన్నారు.

## భర్త వేధింపులు భరించలేక భార్య ఆత్మహత్య...

**కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త** నిండు నూరేళ్లు తాళికట్టిన బర్తే చివరి వరకు తోడు ఉండాల్సిందిగా పోయి వేధింపులకు గురి చేయడంతో భార్య ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కెపిహెచ్బి కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు బంధువులు తెలిపిన వివరాల ప్రకారం... కెపిహెచ్బి కాలనీకి చెందిన రజినీకాంత్ రెడ్డి, సౌజన్య (29)కు గత 2020లో వివాహం జరిగింది. ఇరువురి సంతానానికి మూడు సంవత్సరాల బాబు పుట్టాడు. కాగా తరచూ భర్తతో పాటు అత్తమ్మ మరిది మానసికంగా శారీరకంగా వేధిస్తుందడంతో తరచూ మానసిక వేదనకు గురయ్యేది. ఈ నేపథ్యంలో భర్తతోపాటు మొత్తం మరదల పై మూడు పేజీల సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్యకు పాల్పడింది. ఈ మేరకు మృతురాలి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కెపిహెచ్బి కాలనీ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రేమ విఫలమై యువకుడి ఆత్మహత్య

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త** ప్రేమ విఫలమై ఓ యువకుడు ఇంట్లో సీలింగ్‌ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలోని సంజయ్‌గాంధీనగర్‌లో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం గాజులరామారం సంజయ్‌గాంధీనగర్‌కు చెందిన ఎం.డి.గౌస్ పాషాకు ఐదుగురు సంతానం. అందులో నలుగురు అమ్మాయిలు కాగా ఒకకుమారుడు ఉన్నారు. గతంలోనే గౌస్‌పాషా చనిపోవడంతో అక్కచెళ్లలో ఇమ్రాన్ పాషా ఉంటున్నాడు.ఇతడికి సంవత్సరం క్రితం సమీపంలోని కాలనీలోగల ఒక అమ్మాయితో వివాహం నిశ్చయమైంది. సంవత్సరం క్రితం వివాహం కుదిరినా కొన్ని కారణాలవల్ల వివాహం చెడిపోయింది. గత సంవత్సరంగా తననే వివాహం చేసుకుంటానని చెప్పిన యువతి వేరొకరితో వివాహం నిశ్చయం కావడంతో తీవ్ర మనస్తాపాని గురైన ఇమ్రాన్‌పాషా ఇంట్లోనే పలుమార్లు గోడకు తల పగలగొట్టుకోవడం, నిద్రమాత్రలు మింగి ఆత్మహత్యయత్నాలకు పాల్పడ్డాడు. ఇంట్లో సభ్యులు పలుమార్లు నచ్చచెప్పి ధైర్యం చెప్పేవారు. అయితే మంగళవారం రాత్రి భోజనం చేసి తనగదిలోకి వెళ్లిన ఇమ్రాన్‌పాషా తనరూంలోని ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఉదయం తనఅక్క ఫర్హానా తబ తమ్ముడు పడుకున్న తలుపులుకొట్టి కిటికిలో నుండి చూడగా అప్పటికే ఇమ్రాన్‌పాషా ఫ్యాన్‌కు ఉరివేసుకుని వేలాడుతూ కనిపించాడు. వెంటనే పక్కనే గల తమ బంధువును పిలిచి ఇద్దరు తలుపులు పగలగొట్టి ఫ్యాన్‌కు ఉరివేసుకున్న ఇమ్రాన్‌పాషాను కిందికిదింపి ఆసుపత్రికి తరలించారు. ఆత్మహత్యకు యత్నించిన ఇమ్రాన్‌పాషా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈమేరకు జీడిమెట్ల సబ్‌ఇన్‌స్పెక్టర్ ప్రేమ్ సాగర్ ఆధ్వర్యంలో సర్కిల్‌ఇన్‌స్పెక్టర్ గడ్డం మల్లేశ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తుచేస్తున్నారు.

## మెట్రో సేవలకు అంతరాయం

### 15నిమిషాల పాటు నిలిచిపోయిన రైలు

**హైదరాబాద్, ఏప్రిల్ 2,ప్రభాతవార్త:** హైదరాబాద్ మెట్రో రైలు సేవలకు అంతరాయం ఏర్పడింది. సాంకేతిక సమస్యతో మెట్రో రైలు నాంపల్లి అసెంబ్లీ స్టేషన్ల మధ్య నిలిచిపోయింది. దాదాపు 15 నిమిషాలపాటు మెట్రో సేవలకు అంతరాయం ఏర్పడింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. స్పందించిన మెట్రో సిబ్బంది వెంటనే సమస్యను పరిష్కరించారు. దీంతో 15 నిమిషాల తర్వాత యథావిధిగా మెట్రో సేవలు కొనసాగాయి.

## సీతారామ కళ్యాణానికి గవర్నర్‌కు ఆహ్వానం

సీతారామ కళ్యాణానికి గవర్నర్ ఆహ్వానం అందచేస్తున్న ఉత్సవ సమితి ప్రతినిధులు

**గోషామహల్ ఏప్రిల్ 2 , ప్రభాతవార్త:** భాగ్యనగర్ శ్రీరామ నవమి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో సీతారామ కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఉత్సవ సమితి అధ్యక్షులు డాక్టర్ భగవంత్‌రావు,ప్రధాన కార్యదర్శి గోవింద్‌రాజులు తెలిపారు.ఈమేరకు రాజ్‌భవన్‌లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను ఉత్సవ ప్రతినిధులు ఉత్సవ సమితి ఉపాధ్యక్షులు మెట్టువైకుంఠం,కోశాధికారి శ్రీరామ్‌వ్యాస్, సభ్యులు రామరాజువిశ్వహిందు పరిషత్ తెలంగాణ రాష్ట్ర ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామిలు మర్యాద పూర్వకంగా కలిసిఆహ్వాన పత్రికను అందచేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల ఏప్రిల్6వ తేదిన సీత రామ్‌బాగ్‌లో సీతారామ కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.గవర్నర్ కుడా వచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ఎసి బస్‌షెల్టర్‌లలో అధికారుల తనిఖీ

### - పలు యాడ్ ఏజెన్సీలకు పెనాల్టీ

**హైదరాబాద్, ఏప్రిల్ 2,ప్రభాతవార్త:** నగరంలోని పలు ఏసీ బస్‌షెల్టర్‌లలో జిహెచ్ఎంసి అధికారులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న పలు యాడ్ ఏజెన్సీలపై చర్యలు తీసుకుంటున్నారు. ఏసీ బస్‌షెల్టర్‌లలో మెయింటనెన్స్ బాధ్యత ఆబస్‌షెల్టర్‌కు యాడ్ వేసిన ఎజెన్సీలదే ఉంటుంది. ఈనేపథ్యంలో పలు ప్రాంతాల్లో ఫ్యాన్లు బాగు చేయాలని మార్చి మొదటి వారం నుండి పలు దఫాలుగా ఆదేశాలు జారీ చేసి నప్పటికీ ఏజెన్సీలు బేఖాతరు చేయకపోవడంతో అధికారులు చర్యలు చేపట్టారు. గత రెండురోజులుగా ప్రత్యేక టీంలతో తనిఖీలు చేసి రిపేర్లు చేయని యుని,ప్రకాశ్ మీడియా కార్డ్ ఏజెన్సీలకు పెనాల్టీ విధించారు. అలాగే ప్రతిసోమవారం బస్‌షెల్టర్‌లలో తనిఖీలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.

## జలమండలిలో 10 మంది ఉద్యోగులు పదవి విరమణ

**హైదరాబాద్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** జలమండలిలో 10 మంది ఉద్యోగులు పదవి విరమణ పొందారు. బోర్డులో వివిధ స్థాయుల్లో పని చేస్తూ రిటైర్ అయిన వీరిని ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో అధికారులు, సిబ్బంది ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికా రు. పదవీ విరమణ ద్వారా లభించే గ్రాట్యూటీ వంటి తదితర ప్రయోజనాల్ని చెక్కు రూపంలో అందజేశారు. పదవీ విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో నాణ్యమైన సమయం గడపాల ని, జీవితం సంతోషంగా ఉండాలని వారు ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో పి అండ్ ఏ సిజిఎం మహ్మద్ అబ్దుల్ ఖాదర్, జిఎం సరస్వతి, ఉద్యోగుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

హైదరాబాద్ వార్త

## జిహెచ్ఎంసి టౌన్‌ప్లానింగ్ ఆదాయం రూ.1138.44 కోట్లు

**-2024-25లో 13,421 నిర్మాణాలకు అనుమతులు**
**-గత సంవత్సరంతో పోలిస్తే 31.15కోట్లు పెరుగుదల**
**-102 హైరేజ్ బిల్డింగ్‌లకు పర్మిషన్..**
**-కొండాపూర్‌లో 49అంతస్తుల అతిపెద్ద భవనానికి అనుమతి**

**హైదరాబాద్, ఏప్రిల్ 2,ప్రభాతవార్త:** మహానగరంలోని సుమారు కోటిన్నర మంది జనాభాకు ముఖ్యమైన సేవలందించే జీహెచ్ఎంసీ భవన నిర్మాణాల అనుమతులు, నిర్మాణాలు పూర్తయిన భవనాలకు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల జారీకి సంబంధించిన ఛార్జీలతో టౌన్ ప్లానింగ్ ఆదాయం రోజురోజుకు పెరుగుతుంది. ముఖ్యంగా హైదరాబాద్ నగరంలో ఆఫీస్ స్పేస్‌కు డిమాండ్ బాగా ఉండటంతో జాతీయ, అంతర్జాతీయ సంస్థలు కూడా నగరంలో ముఖ్య కార్యాలయాలు, క్యాంపస్‌లను నిర్మించుకుంటున్నందున క్రమంగా భవన నిర్మాణ కార్యకలాపాలు పెరుగుతున్నాయి. దీంతో వాటికి నిర్మాణ అనుమతులను జారీచేస్తూ జీహెచ్ఎంసీ కూడా వేలాది కోట్ల రెవెన్యూను సమకూర్చుకుంటుంది.తాజాగా 2024-25 ఆర్థిక సంవత్సరంలో జీహెచ్ఎంసీ మొత్తం 13 వేల 421 అన్ని రకాల నిర్మాణ అనుమతులను జారీ చేసి, రూ. 1138.44 కోట్ల ఆదాయాన్ని సమకూర్చుకున్నట్లు అధికారులు వెల్లడించారు. వీటిలో ఇన్ స్టెంట్ రిజిస్ట్రేషన్లు 523 కాగా, ఇన్ స్టెంట్ అప్రూవల్స్ 8377, సింగిండో ద్వారా మరో 2422, లే అవుట్ విత్ హౌజింగ్ అండర్ గెటెడ్ కమ్యూనిటీలు 6, లే అవుట్ విత్ ఓపెన్ ప్లాట్స్ 5, అక్యుపెన్సీ సర్టిఫికెట్లు 2088లతో కలిపి మొత్తం 13 వేల 421 వివిధ రకాల అనుమతులను జారీ ప్లానింగ్ విభాగం అధికారులు తెలిపారు. అలాగే 102 హైరేజ్ బిల్డింగ్‌లకు పర్మీషన్ ఇవ్వగా అందులో కొండాపూర్‌లో 49 అంతస్తుల భవనం అతిపెద్దదిగా పేర్కొన్నారు. అలాగే గత ఆర్థిక సంవత్సరం 2023-24లో 1107.19కోట్ల ఆదాయం రాగా ఈఏడాది మరో 31.15కోట్లు పెరిగి 1138.44 ఆదాయం సమకూరింది.

## నగరవాసులకు పరిశుభ్రమైన గాలి అందించడమే లక్ష్యం

**-అన్నిశాఖల సమన్వయంతో పనిచేసి కాలుష్యాన్ని తగ్గించాలి**
**-జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి**

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ ఇలంబర్తి, ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్ తదితరులు

**హైదరాబాద్, ఏప్రిల్ 2,ప్రభాతవార్త:** నగర ప్రజలకు పరిశుభ్రమైన వాయువు అందించడమే తమలక్ష్యమని అన్ని శాఖలను సమన్వయం చేసి కాలుష్యానికి అడ్డుకట్టవేసేందుకు కృషి చేస్తామని జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి అన్నారు. ఈమేరకు బుధవారం నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాంలో భాగంగా నగర స్థాయిలో అమలు, పర్యవేక్షణ కమిటీ సమావేశం జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో జరిగింది. కమిషనర్ ఇలంబర్తి అధ్యక్షత జరిగిన ఈసమావేశంలో హైదరాబాద్ సైబరాబాద్, రాచకొండ ట్రాఫిక్ పోలీస్ ఉన్నతాధికారులు, టిజిపిసిబి, టిజిఐఐసి, టిజిఎస్ఆర్టీసి, వివిధ ట్రాన్స్‌పోర్టుల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నగరంలో వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు 15వ ఆర్థిక కమిషన్ నిధులను ఉపయోగించి వివిధ శాఖల ద్వారా చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళిక పై చర్చించి నిర్ణయాలు తిసుకున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి హైదరాబాద్ నగరానికి రూ.112.36 కోట్ల నిధులు మంజూరయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈసందర్భంగా కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ... ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ మెరుగుపడేలా కృషి చేయాలని అలాగే టిజిపిసిబి మరిన్ని ఎయిర్ క్వాలిటీ మానిటరింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారులను ధూళి రహితంగా ఉండేందుకు చేపట్టవలసిన చర్యలను అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని సూచించారు. పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్‌లో ఎలక్ట్రికల్ వాహనాలు వాడకం పెంచేందుకు చర్యకు తీసుకోవాలన్నారు. అలాగే భవన నిర్మాణ రంగంలో కూడా కాలుష్యాన్ని నివారించేందుకు ఇప్పటికే చర్యలు తీసుకున్నామని వివరించారు. ముఖ్యంగా ఇండస్ట్రీస్,హోటల్స్,రెస్టారెంట్స్, డొమెస్టిక్ అంశాల్లో పూర్తిగా నివారించేందుకు సంబంధిత అధికారులు తమ వంతు కృషి చేయాలని ఆదేశించారు. భవిష్యత్ తరాల వారికి స్వేచ్ఛా మైన గాలి అందించాలంటే ప్రభుత్వంతో పాటుగా ప్రజలు కూడా సహకారం అందించాల్సిన అవసరం ఉందన్నారుట్రాఫిక్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్ మాట్లాడుతూ కార్ పూలింగ్‌ను ప్రోత్సహించడం ద్వారా ట్రాఫిక్ తగ్గించడంతో పాటు కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు.జాయింట్ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్ రమేష్ మాట్లాడుతూ మొత్తం 550 పియుసి వాహనాలలో 478 వాహనాలను ఆన్‌లైన్ సెంట్రల్ సర్వర్‌కు అనుసంధానం చేసి, పర్యావరణ అనుమతి సర్టిఫికెట్లను జారీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అన్ని శాఖలు సమన్వయంతో అమలు చేసి హైదరాబాద్ నగరంలో వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు కృషి చేయాలని కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కమిషనర్ లు రఘుప్రసాద్, సుభద్ర దేవి, రాచకొండ ట్రాఫిక్ డిసిపి శ్రీనివాసులు సి.ఈ లు భాస్కర్ రెడ్డి, కోటేశ్వర రావు, రత్నాకర్, సిసిపి శ్రీనివాస్, ట్రాన్స్‌పోర్ట్ జాయింట్ కమిషనర్ సి.రమేష్, టి.జి.పి.సి.బి సీనియర్ సైంటిస్ట్‌లు డా.డి.ప్రసాద్, ఎన్. జయశ్రీ, సికింద్రాబాద్ ఆర్డిఓ సాయిరాం,హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ ట్రాఫిక్ పోలీస్ ఉన్నతాధికారులు, మెట్రో రైలు, టి.జి.ఐ.ఐ.సి, ఇ.పి.టి.ఆర్.ఐ అధికారులు, ఎలక్ట్రికల్ ఈఈ లు, తదితరులు పాల్గొన్నారు.

## చోరీ కేసును చేధించిన ఒయూ పోలీసులు

విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ బాలస్వామి, అడిషనల్ డీసీపీ నరసయ్య, ఏసీపీ జగన్, ఇన్స్‌పెక్టర్ రాజేందర్ నాయక్

**తార్నాక, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** ఓ ఇంట్లో చోరీ చేసి తప్పించుకొని తిరుగుతున్న ముగ్గురి దొంగలను ఉస్మాని యా యూనివర్సిటీ పోలీసులు పట్టుకున్నారు. వారి నించి విలువైన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను డిసిపి డాక్టర్ బి. బాలస్వామి, అడిషనల్ డీసీపీ నరసయ్య, ఏసీపి జగన్, ఇన్స్‌పెక్టర్ రాజేందర్ నాయక్‌తోకలిసి వెల్లడించారు. వివరాల ప్రకారం హబ్సిగూడలోని రవీంద్ర నగర్ కాలనీలో ఆశా ఠాకూర్ (65) నివసిస్తోంది. సమీపంలోనే ఆమె అల్లుడైన రంజన్ కుమార్ ఝా (40) ఉంటున్నారు. ఈ నేపథ్యంలో గత నెల 22న ఆమె బీహార్ లోని తన స్వగ్రామానికి వెళ్లారు. ఇంటికి తాళం వేసి, మెయిన్ గేటు తాళం చేతులను వాచ్‌మెన్ శంకర్ దాస్ కు అప్పగించారు. శంకర్ దాస్ రోజు కాంపౌండ్ లోని చెట్లు, మొక్కలకు నీరు పోసేవారు. గత నెల 28న సాయంత్రం ఐదు గంటలకు మొక్కలకు నీరు పోస్తుండగా ఇంటి ప్రధాన డోరు తాళం పగలగొట్టి ఉండడాన్ని గుర్తించారు. కిటికీలోంచి పరిశీలించగా సామా న్లన్నీ చిందరవందరగా కనిపించాయి. వెంటనే రంజన్ కుమార్ ఝాకు సమాచారం అందించారు. అక్కడికి వచ్చిన రంజన్ ఇల్లు మొత్తం చూసి రెండు జతల బంగారు గాజులు, రెండు బంగారు గొలుసులు, 8 ఉంగరాలు, ఆరు జతల చెవి రింగులు, రెండు లాకెట్లు, రూ. 12 వేల నగదు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసును విచారణ చేపట్టిన పోలీసులు తాళం వేసి ఉన్న ఇళ్లను టార్గెట్గా చేసుకొని చోరీ చేసే బృందమే నేరం చేసినట్లు నిర్ధారించుకున్నారు. విశ్వసనీయవర్గాల సమాచారం మేరకు సోమవారం రాత్రి 11 గంటల సమ యంలో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి పది తులాల విలువైన బంగారు ఆభర ణాలను స్వాధీనం చేసుకున్నారు. మహేష్ (24), ప్రవీణ్ (25), శ్రీకాంత్ (24) ముగ్గురు జప్టోలు డెలివరీ బాయ్స్ గా పని చేస్తున్నారు. అంబర్పేట్ లోని చెన్నారెడ్డి నగర్ లో నివాసముండే ఈ ముగ్గురు కలిసి చోరీకి పాల్పడ్డాడు. కేసును మూడు రోజుల వ్యవదిలోనే ఛేదించిన పోలీసు సిబ్బందిని డిసిపి అభినందించారు. ఇన్స్‌పెక్టర్ రాజేందర్ ఆధ్వర్యంలో క్రైం ఏఎసై ఈశ్వర్,క్రైం టీం కృష్ణ, రామా కాంత్, రామారావు, వెంకటేష్, ప్రభాకర్, సతీష్‌లను డీసీపీ అభినందించారు. విలేకరుల సమావేశంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జలమండలికి వరల్డ్ వాటర్ అవార్డు

**హైదరాబాద్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** జలమండలిని వరల్డ్ వాటర్ అవార్డు వరించింది. వాటర్ డైజెస్ట్ అనే ప్రముఖ అంతర్జాతీయ సంస్థ 2024-2025 సంవత్సరానికి వరల్డ్ వాటర్ అవార్డ్స్‌లో జలమండలికి గవర్నమెంట్ కేటగిరీలో ఉత్తమ ఎస్‌టిపి అవార్డు లభించింది. యునెస్కో భాగస్వామ్యంతో నిర్వహించిన 19వ వాటర్ డైజెస్ట్ వరల్డ్ వాటర్ అవార్డ్స్ (2024-2025) సంవత్సరానికి ఎస్‌టిపి/ మురుగు నీటి శుద్ధి అవార్డు లభించింది. ఈ అవార్డును జలమండలి ప్రాజెక్టు డైరెక్టర్ సుదర్శన్ ప్రధాన కార్యాలయంలోని మేనేజింగ్ డైరెక్టర్ ఛాంబర్‌లో ఎండి అశోక్ రెడ్డి, ఈడి మయాంక్ మిట్టల్‌లకు బుధవారం అందజేశారు. ఈ అవార్డు రావడంపై ఎండి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎండి అశోక్ రెడ్డి మాట్లాడుతూ నగరంలో అందరికీ తాగు నీరు అందించడంతో పాటు ఉత్పన్నమయ్యే మురుగును శుద్ధి చేయడానికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నాగోల్ 320 ఎమ్మెల్డిల ఎస్‌టిపి పర్యావరణ అనుకూలత, సమర్థవంతమైన మురుగు నీటి శుద్ధి, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో విశేష ప్రాముఖ్యతను చూపినందుకు ఈ అవార్డుకు ఎంపికైంది. మురుగు శుద్ధి సామర్థ్యాన్ని పెంచడం ద్వారా పర్యావరణ ప్రభావాన్ని తగ్గించడం, సమాజానికి పరిశుభ్రమైన ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడంలో ముఖ్యమైన పాత్ర పోషించింది. అలాగే అధునాతన నీటి నిర్వహణ, సర్క్యులార్ ఎకానమీ విధానాలు, మురుగు నీటి పునర్వినియోగం వంటి అంశాలలో చేసిన కృషికి ఈ గుర్తింపు లభించింది. నాగోల్ ఎస్‌టిపి మురుగునీటి శుద్ధి కేంద్రాల్లో పెద్ద ప్లాంట్ ప్రసిద్ధి చెందింది. చాదర్ ఘాట్ నుంచి ప్రారంభమయే మురుగు నీరు నగరంలోని వివిధ ప్రాంతాల్లోని ఎన్నో నాలలను కలుపుకుంటూ నాగోల్ వద్దకు చ

## ఎన్నో ఏళ్లుగా నివాసముంటున్న వారికి అనుమతులు ఇవ్వాలి : ఎమ్మెల్యే కృష్ణారావు

కలెక్టర్ గౌతమ్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** కెపిహెచ్బి కాలనీలోని సర్వేనెంబర్ 145, 163 లో గల సర్దార్ పటేల్ నగర్, వసంత్ నగర్, భగత్ సింగ్ నగర్ ఫేస్ 1,2, సీబీసీఐడీ, శిల్పా, ఎన్ ఆర్ ఎస్ ఐ కాలనీ డైమండ్ ఎస్టేట్ పరిధిగల ప్రాంతాల్లో భవన నిర్మాణాలకు ప్రభుత్వం అనుమతి నిరాకరించిన వేళ బుధవారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో అన్ని కాలనీల అధ్యక్షులతో కలెక్టర్ గౌతం పొట్రుకు స్థానిక కాలనీవాసులు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా నివాసముంటున్న ఈ ప్రాంతాల్లో ప్రజలను ఇబ్బందులు గురి చేస్తూ వారి స్థలాల్లో ఇళ్ల నిర్మాణం చేసుకోవాలన్నా కూడా ప్రభుత్వ అనుమతి నిరాకరించిన సందర్భంలో ప్రజలు ఎంతో ఇబ్బందులు పడుతున్నారని వెంటనే దీనిపై స్పందించి ప్రజలకు మేలు కలిగేలా చూడాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కృష్ణారెడ్డి కాలనీల అసోసియేషన్ అధ్యక్షులు నాగేశ్వరరావు, నాగిరెడ్డి, హనుమంతరావు, సాంబశివరావు, ప్రభాకర్, రామారావు, శిల్పా ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మిక రాష్ట్ర మహాసభ గోడ పత్రిక విడుదల

గ్రామ పంచాయితీ కార్మిక రాష్ట్ర మహాసభ గోడ పత్రికను ఆవిష్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ టీయుసీఐ అనుబంధ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభ నారాయణపేట జిల్లా కేంద్రంలో ఏప్రిల్ 5న జరుగుతుంది. ఈ మహాసభలకు సంబంధించిన గోడపత్రికను విద్యానగర్‌లోని యూనియన్ కార్యాలయంలో టీయుసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సూర్యం, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.ఎల్. వర్మ ఎం. హర్వేల్, రాష్ట్ర సహాయ కార్యదర్శి సి. వెంకటేష్ లతో కలిసి ఆవిష్కరించారు. ఈ రాష్ట్ర మహాసభలకు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుండి జి.పి. కార్మికులు హాజరై భవిష్యత్ వర్తవ్యాలను రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు. నేడు పెరిగి పోతున్న ధరలు చాలీచాలని జీతభత్యాలతో వెలకు కేవలం రూ.9,500లతో జీవించరం గగనంగా మారింది. జి.పి. కార్మికులకు మున్సిపల్ కార్మికుట మాదిరి జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పి.ఎఫ్, ఈఎస్ఐలను అమలు చేయాలని సాగే ఉద్య మంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని, అన్ని అంశాలలో చర్చించడం జరుగుతుందన్నారు.

## 5న గజల్, నృత్య ,సంగీత ఉత్సవాలు

**హైదరాబాద్ ఏప్రిల్2, ప్రభాతవార్త :** చారిత్రాత్మక చౌమహల్లా ప్యాలెస్ లో జంట నగరాల కళాప్రియుల కోసం గజల్, నృత్య మరియు సంగీత ఉత్సవాలు చౌమహల్లా ప్యాలెస్ సౌజన్యంతో పరిచాయ్ ఆర్ట్స్ ఫౌండేషన్ నిర్వహిస్తుందని ఫౌండర్ ట్రస్టీ జైవంత్ నాయుడు తెలిపారు. భారతీయ శాస్త్రీయ సంగీతం, గజల్, నృత్యం ద్వారా సాంప్రదాయాన్ని కాపాడటం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం మరియు భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రచారం చేయడం లక్ష్యంగా ఈ ఒక రోజు ఉత్సవాలు భారతదేశంలోని ప్రఖ్యాత కళాకారులచే నిర్వహిస్తున్నామని అన్నారు. ఏప్రిల్ 5న సాయంత్రం 6.30 గంటలకు ప్రారంభమోతాయని, భారతదేశ ప్రముఖ కళాకారులూ న్యూఢిల్లీ నుండి పండిట్ రాజేంద్ర గంగాని (కథక్), భోపాల్ నుండి పండిట్ ఉమాకాంత్ మరియు అనంత్ గుండెచా (ధ్రుపద్) మరియు హైదరాబాద్ నుండి యువ సంచలనం జ్యోతి శర్మ (గజల్) ఈ ఉత్సవంలో ప్రదర్శనలు ఇస్తున్నారని వెల్లడించారు. సంగీతం, నృత్యం భారతీయ సంస్కృతిలో అంతర్భాగం గుర్తించి చౌమహల్లా ప్యాలెస్ యాజమాన్యం హైదరాబాద్ కళ ప్రియుల కోసం ఇకపై తరచుగా దాని ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని నిర్ణహించిందని అందులో భాగమే ఈ గజల్, నృత్య మరియు సంగీత ఉత్సవాలు అని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్నవారు ఏప్రిల్ 3 మరియు 4 తేదీలలో ప్యాలెస్ ప్రవేశ ద్వారం రిసెప్షన్ కౌంటర్ వద్ద ఉచిత ఆహ్వాన కార్డులను తీసుకొని రావాలని జైవంత్ నాయుడు చెప్పారు.

## మంచినీటి సమస్యను పరిష్కరించాలని జలమండలి జిఎంకు వినతి

బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లో మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ జల మండలి జిఎంకు వినతిపత్రం ఇస్తున్న బిఆర్ఎస్ నాయకులు

**నార్సింగి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పరిధిలో మంచినీటి సమస్య తీవ్రరూపం దాల్చిందని, నీటి ఎద్దడిని తీర్చాలని కోరుతూ జల మండలి జిఎం, మేనేజర్లకు బుధవారం బిఆర్ఎస్ అధ్యక్షులు రావులకోళ్ల నాగరాజు బృందం వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లల్లో వేసుకున్న బోర్లు ఎండిపోయాయని, జల మండలి నుంచి రావాల్సిన నీరు సవ్యంగా సరఫరా చేయడం లేదని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ట్యాంకర్లను కొనలేక, కనీస అవసరానికి నీరు లేక అత్యధిక శాతం ప్రజలు అల్లాడిపోతున్నారన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ఇంటింటికి నల్లా కనెక్షన్ ఇచ్చి మంచినీటిని సరఫరా చేయిస్తే, ఈ సర్కారు నల్లాల్లో నీటిని కూడా సరఫరా చేయలేక చెతికిల పడిపోతుందన్నారు. వారానికి ఒకరోజు మంచినీటిని సరఫరా చేస్తే ప్రజలకు ఏ మూలకు సరిపోతాయని అధికారులను ప్రశ్నించామని తెలిపారు. ఏప్రిల్ మొదటి వారంలోనే పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే వచ్చే మే నెలలో ఎంత దారుణమైన పరిస్థితులు ఎదురవుతాయోనని ప్రజలు భయపడి పోతున్నారన్నారు. వెంటనే జల మండలి అధికారులు స్పందించి మంచినీటి సమస్యను పరిష్కరించాలని, రెండు రోజులకు ఒకసారి నీటిని సరఫరా చేయాలని, లేదంటే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని నాగరాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాముడు యాదవ్, వెంకటేష్, రవి కుమార్, సుధాకర్, శాంతి, ఆపండు, మురళీ, పెంటయ్య యాదవ్, వినోద్, మహేష్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయండి

- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- ప్రజాపాలన కాదు ప్రజలను హింసించే పాలన సాగుతుందన్న కార్తిక్‌రెడ్డి

**నార్సింగి, మార్చి 2 ప్రభాతవార్త :** ప్రజల సమస్యల పరిష్కారం కోసం బిఆర్ఎస్ నాయకులు ముందుండి పోరాటాలు చేయాలని మాజీ మంత్రి, బిఆర్ఎస్ నాయకురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. రాజేంద్రనగర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి కార్తిక్‌రెడ్డి నాయకత్వంలో బుధవారం బిజెఎంసి బిఆర్ఎస్ కార్యనిర్వాహక కార్యదర్శిగా గంగని రవి కుమార్‌ను నియమించి, అభినందించారు. ఈ సందర్భంగా సబితారెడ్డి, కార్తికరెడ్డిలు మాట్లాడుతూ కష్టకాలంలో పార్టీ కోసం పని చేసే వారికి పార్టీ ప్రత్యేక గుర్తింపునిస్తుందని, అన్ని విధాలుగా అండగా నిలబడుతుందన్నారు. ఇప్పుడు తెలంగాణలో నడుస్తుంది ప్రజాపాలన కాదని, ప్రజలను హింసించే పాలన అని ఆరోపించారు. నిరుపేదల ఇళ్లను, పక్షుల గూళ్లను వేటినీ వదులకుండా కూల్చడమే తమ పనిగా నేటి కాంగ్రెస్ సర్కారు ముందుకెళ్తుందన్నారు. ప్రకృతిని, ప్రజలను అవస్థల పాలు చేసే పాలకుడి పతనం త్వరలోనే ప్రారంభం అవుతుందన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతుందన్నారు. పేదల ఇళ్లపై, పక్షుల గూళ్లపై "బుల్డోజర్లు" ఎక్కిస్తూ వాటిని ధ్వంసం చేస్తు రాక్షసానందం పొందుతున్నారన్నారు. సెంట్రల్ వర్సిటీ విద్యార్థులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. పాలన చేతగాక భూములు అమ్మి జీతాలు ఇవ్వాలని సీఎం యోచించడం దుర్మార్గమైన చర్య అన్నారు. భూములు అమ్మవద్దని పోరాడుతున్న విద్యార్థులను, రాజకీయ నాయకులను ఎక్కడికక్కడ అరెస్టులు చేస్తూ ప్రజాస్వామ్యంను ఖూనీ చేస్తున్నారని ఆరోపించారు. సీఎం చర్యల వల్లనే హైదరాబాద్‌తో పాటు తెలంగాణలో రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందన్నారు. ఈ నెల 27.వ,తేదీన హనుమకొండ జిల్లాలో జరుగబోయే బిఆర్ఎస్ 25.వ,రజతోత్సవాలకు భారీ ఎత్తున మనమంతా తరళి వెళ్లి విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. కేసీఆర్ పాలనలో మంచినీటి ఇబ్బందులు లేకుండే అని, ఇప్పుడు మంచినీటి కోసం ప్రజలు అల్లాడిపోతున్నారన్నారు. మళ్లీ కేసీఆర్ పాలన తీసుకు వచ్చేందుకు రాష్ట్ర ప్రజలంతా ఎదిరి చూస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, రాముడు, రవీందర్‌రెడ్డి, వెంకటేష్, సుధాకర్, పాండు, శాంతి, మురళీ, పెంటయ్య, హరికృష్ణ, ఉదయ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

బిజెఎంసి బిఆర్ఎస్ కార్య నిర్వాహక కార్యదర్శిగా గంగని రవి కుమార్‌ను నియమిస్తు, అభినందిస్తున్న మాజీ మంత్రి సబితారెడ్డి.

## 'హంసధ్వని" సంగీత పరిశోధనా అంశాల శిక్షణా శిబిరం

**చిక్కడపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** సుప్రసిద్ధ సాంస్కృతిక సంస్థ నవ్యనాటక సమితి ఆధ్వర్యంలో "హంసధ్వని" సంగీత పరిశోధన అంశాల రూపకల్పన లో శిక్షణా శిబిరం ఈనెల 12వ తేదీనాడు నిర్వహింపబడుతుందని సమితి అధ్యక్షుడు వేమరాజు విజయకుమార్, సమన్వయకర్తలు నిష్టల సుధామాల, డాక్టర్ ఇందిరా హేమలు తెలియజేసారు. మంగళవారం చిక్కడపల్లిలోని సంస్థ కేంద్ర కార్యాలయంలో ఈ కార్యక్రమానికి చెందిన పోస్టర్ ను సమితి కార్యాలయంలో ప్రముఖ సంగీత విద్వాంసురాలు, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం సంగీత విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. పావని దుడ్డు, సమితి సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ శిబిరంలో సంగీత పరిశోధనా రంగంలో కొత్తగా అడుగుపెట్టిన విద్యార్థులు, అధ్యాపకులు, మరియు ఆసక్తిగల పరిశోధకులకు విశ్లేషణాత్మక ఆలోచన, సరైన శోధనా అంశాల ఎంపిక, పరిశోధనా విధానాలు, మరియు సమాచార సేకరణ విధానాలు వంటి అంశాలపై ప్రాముఖ్యతనిచ్చి వివరంగా అవగాహన కల్పించబడుతుందని డాక్టర్ ఇందిరా హేమ తెలిపారు. ఈ వర్క్‌షాప్‌ను డా. పావని దుడ్డు ఇంటరాక్టివ్ సెషన్‌గా నిర్వహిస్తారు. ఈ సెషన్‌లో పాల్గొనేవారు పరిశోధనా విషయ అభివృద్ధి ప్రక్రియను సవివరంగా అర్థం చేసుకోవడమే కాకుండా, ఆలోచనలు, సూత్రీకరణ, పరిశోధనా ప్రశ్నలు, లక్ష్యాలు, మరియు సాహితీ సమీక్షపై అవగాహన పొందడం, మరియు పరిశోధనా విషయం తుది రూపుదిద్దుకునే విధానాలను నేర్చుకోవచ్చు. శాస్త్రీయ పరిశోధనలో ప్రామాణికత, ప్రాముఖ్యత, మరియు వినూత్న ఆలోచనలను ప్రోత్సహించడానికి ఇది మంచి అవకాశం. ఈ ఇంటరాక్టివ్ వర్క్‌షాప్ పరిశోధనా విషయాలను అభివృద్ధి చేయడానికి అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు రూపొందించబడిందని సుధామాల వివరించారు.

'హంసధ్వని" సంగీత పరిశోధనా అంశాల శిక్షణా శిబిరం పోస్టర్‌ను ఆవిష్కరించిన దృశ్యం

## విఎస్‌టి ఎంప్లాయిస్ కోపరేటివ్ కన్స్యూమర్ సొసైటీ ఎన్నికల్లో సంజీవరెడ్డి ప్యానల్ విజయం

**చిక్కడపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** వి ఎస్ టి ఎంప్లాయిస్ కోఆపరేటివ్ కన్స్యూమర్ సొసైటీ ఎన్నికల్లో ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు, జి సంజీవరెడ్డి ప్యానల్ ఘన విజయం సాధించింది. బుధవారం రాత్రి బాగ్ లింగంపల్లిలోని వి ఎస్ టి యూనియన్ కార్యాలయంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎన్నికలు జరిగాయి ఎన్నికలు జరిగాయి. ఈ సొసైటీలో 186 మంది ఓటర్లు ఉండగా పోలింగ్లో 173 మంది పాల్గొన్నట్లు ఎన్నికల అధికారి శివకుమార్ తెలిపారు. ఆ ఎన్నికల్లో పదిమంది డైరెక్టర్ల కోసం 24 పోటీ చేసినట్లు తెలిపారు. ఇందులో 9 మంది జనరల్ కోట డైరెక్టర్ ల కోసం 21 మంది ఒక ఎస్సీ డైరెక్టర్ కోసం ముగ్గురు పోటీ చేసినట్లు చెప్పారు. ఈ పోటీలో ఐఎన్టియుసి అధ్యక్షులు జి సంజీవరెడ్డి ప్యానల్, నాయిని నరసింహారెడ్డి ప్యానల్, బిజెపి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి ప్యానెల్ లో పోటీపడ్డాయి. అయితే ఈ పోటీల్లో జి సంజీవరెడ్డి సభ్యులు ఏకపక్షంగా పదిమంది గెలిచారు. ఎస్సీ కోటా నుంచి గౌరీ శంకర్, జనరల్ కోట నుంచి అభిషేక్, అజయ్ కుమార్, నవీన్ కుమార్, పాల్ సింగ్, రాజశేఖర్ రెడ్డి, రాహుల్, సత్యనారాయణ, శ్యాముకుట్టి, మహ్మద్ హబీబ్ షరీఫ్ లు గెలిచినట్లు ఎన్నికల అధికారి శివకుమార్ ప్రకటించారు. వీరిపదవి కాలం ఐదు సంవత్సరాల పాటు ఉంటుందని తెలిపారు. గెలుపొందిన డైరెక్టర్లు చైర్మన్ ఎన్నుకుంటారని ఎన్నికల అధికారి తెలిపారు. ఎన్నికల అనంతరం సంజీవరెడ్డి ప్యానల్ నాయకులు కే రాజు ఎల్.డి పాల్ ఏఆర్ శ్రీనివాస్ యాదవ్ జి నాగేష్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో విజోత్సవ వేడుకలు నిర్వహించారు. ఓట్లేసి గెలిపించిన కార్మికులకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు

వి ఎస్ టి ఎంప్లాయిస్ కోపరేటివ్ కన్స్యూమర్ సొసైటీ ఎన్నికల్లో సంజీవరెడ్డి ప్యానల్ ఘనవిజయం

## మత ప్రదేశాలలో రాజకీయాలు చేయడం చట్టవిరుద్ధం

**యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** బోరబండ సైట్ 3లోని మజీద్ ఏ ఇబ్రహీం గుల్షాని ట్రస్ట్‌పై కొందరు చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి నిజాలు లేవని తాము మొదటి నుంచి ట్రస్ట్‌ని సాపిగా కొనసాగిస్తుంటే కొందరు నమ్మక ద్రోహం చేశారని మహ్మద్ ఇస్తాకి గుల్షాని ఆవేదన వ్యక్తం చేశారు. మజీదులో కొందరు సమావేశం ఏర్పాటు చేసి తనపై చేసిన అసత్య ఆరోపణలను ఖండిస్తూ వారిపై బోరబండ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మజీదుల్లో రాజకీయ అంశాలు రాజకీయ సమావేశాలు రాజకీయ నాయకుల గురించి మాట్లాడటం చట్టవిరుద్ధం అని ఈ పవిత్ర ప్రదేశంలో ప్రార్థనలు, నమాజులు, చేసుకోవాలని అన్నారు. రాజకీయ లబ్దికోసం ఈవిధంగా దిగజారడం సిగ్గుచేటు అని మహ్మద్ ఇస్తాకి గుల్షాని పేర్కొన్నారు. తమ తాతగారి ఇబ్రహీం గుల్షాని పేరుతో మజీదు నెలకొల్పడం జరిగిందని దానిలో ఫౌండర్ చైర్మన్‌గా తాత ఉండగా ఎగ్జక్యూటివ్ చైర్మన్‌గా తాను కొనసాగుతున్నానని అయితే కొందరు బీఆర్ఎస్ నాయకులు మజీదు కమిటి సభ్యుల పేరుతో అక్రమంగా రిజిస్ట్రేషన్ చేపించుకునేందుకు సబ్‌రిజిష్టర్ ఆఫీసులో స్థానిక శాసన సభ్యుని ప్రొద్బలంతో వెళ్ళడం జరిగిందని ఆవిషయం తమకు తెలియగానే బబోరబండ పోలీస్‌స్టేషన్‌తో పాటు సబ్‌రిజిష్టర్‌కు కూడా ఫిర్యాదు చేశామని తెలిపారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నిన ట్రస్ట్ విషయంలో తమ వద్ద అన్ని ఆధారాలుఉన్నాయని పేర్కొన్నారు.

బోరబండ పోలీస్‌స్టేషన్ వద్ద సమావేశంలో మాట్లాడుతున్న మస్జీద్ ఈ ఇబ్రహీం గుల్షాని ఎగ్జిక్యూటివ్ చైర్మన్ మహ్మద్ ఇస్తాక్ గుల్షాని.

## రాష్ట్రస్థాయి ఉగాది ప్రతిభా పురస్కారాల ప్రదానం

రాష్ట్రస్థాయి ఉగాధి ప్రతిభా పురస్కారాలను ప్రదానం చేసిన దృశ్యం

**చిక్కడపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** మానస ఆర్ట్ థియేటర్స్, శ్రీ త్యాగరాయ గానసభ సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని గుండవరపు హన్మంతరావు కళావేదికలో విశ్వావసు నామసంవత్సర ఉగాది సందర్భంగా రాష్ట్రస్థాయి ఉగాధి ప్రతిభా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా ప్రముఖ కవి, వక్త, కీర్తిపురస్కారగ్రహీత విపి.చందన్‌రావు హాజరై పురస్కారాలను ప్రదానం చేసి ప్రసంగించారు. సభకు నిర్వాహక సంస్థ అధ్యక్షుడు బండారుపల్లి రామచంద్రరావు అధ్యక్షత వహించగా కార్యక్రమంలో గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్దనమూర్తి, నిర్వాహక సంస్థ స్థాపక ప్రధాన కార్యదర్శి, ప్రముఖ కవి రఘుశ్రీ, ఉపాధ్యక్షురాలు డాక్టర్ లలితావాణి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉగాది పురస్కారాలను ఎన్ఆర్ఎస్ఎల్ఎన్.మూరినత, రచయితలు డాక్టర్ కె.సాంబమూర్తి, డాక్టర్ మేడిశెట్టి వెంకటేశ్వర్లు, చిత్రకారుడు బలవీర్, రచయిత్రి వై.శ్రీలక్ష్మి, చిత్రకారులు రాజేంద్రకుమార్ పొన్న, ఆర్టిస్ట్ నవకాంత్ కరిడే, మిస్టర్‌వరల్డ్ విజేత డాక్టర్ ఐశ్వర్య పాతపాటి, విదాయ్‌వేత్త డాక్టర్ చీదెళ్ళ సీతాలక్ష్మి, కార్టూనిస్ట్ జిఎస్ఆర్‌లకు పురస్కారాలను అందించి గౌరవించారు.

## యువ వికాసం పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలి : డిసి

**అత్తాపూర్ ఏప్రిల్ 2 ,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం యువత కోసం అమలు యువ వికాసం పథకాన్ని యువకులు సద్వినియోగం చేసుకోవాలని రాజేంద్రనగర్ సర్కిల్ డిసి రవి కుమార్ పేర్కొన్నారు. బుధవారం రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో డిసిఓ స్వాతి పలువురి నుండి యువవికాసం దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా డిసి రవి కుమార్ మాట్లాడుతూ....సర్కిల్ పరిధిలో 5 ప్రజాపాలన సేవ కేంద్రాలో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 10 : 30 నుండి సాయంత్రం 4 : 30 వరకు అన్ని రోజులో దరఖాస్తులు తీసుకోన్నుట్లు తెలిపారు. కావున సర్కిల్ యువత ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్ పునాది వేసుకోవాలని సూచించారు.

## ఏఐఐఎమ్ఎస్‌లో ప్రతిభ కనబరిచిన చిన్నారులు.

**యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** వెంగళరావు నగర్‌లోని శ్రీనిధి విశ్వభారతి స్వీట్ ఏంజల్ స్కూల్‌లో 17వ ఏఐఐఎమ్ఎస్ (ఆల్ ఇండియా ఇన్సిట్యూట్ ఆఫ్ మాత్స్ సైన్స)టాలెంట్ ఎక్జామ్ నిర్వహించారు. అందులో మొదటి ర్యాంకులో చిన్నారులు సాధించారు. బి.విద్యా కార్తిక్ 9వతరగతి, డి.చతూర్ 3వతరగతి, కె.మోక్షిత 4వతరగతిలో ర్యాంకులు సాధించారు. సందర్భంగా సంస్థ చైర్మ న్ లక్ష్మన్ రావు మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుంచే చదువులో ప్రతిభ కనబరచడంలో దృష్టి సారించాలన్నారు.

## ట్రస్ట్ పేరుతో అభివృద్ధిని అడ్డుకుంటే ఊరుకోం

**యూసుఫ్‌గూడ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** రంజాన్ పండుగ సందర్భంగా ఇటీవల ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయగా అపుడు రిజిస్ట్రేషన్ పత్రాలతో జామ మజీదు ఇబ్రహీం గుల్షాని ట్రస్ట్ చైర్మన్ పేరుతో అధికారులను తప్పుదోవ పట్టించి నిధులు మంజూరు కాకుండా ఎమ్‌డి ఇస్తాక్ గుల్షాని అడ్డుకున్నారని సయ్యద్ ముఖరం పేర్కొన్నారు. అతనికి ఈ ట్రస్ట్ ఎలాంటి సంబందం లేకున్న తప్పు రిజిస్ట్రేషన్‌లతో మజీదు పేరు కరాబు చేసేలా వ్యవహరిస్తున్నాడని అతనిపై గతంలోనే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎఫ్ఐఆర్ కూడా నమోదు అయిందన్నారు. ఈ మజీదు 1990లో ఏర్పాటుచేయడం జరిగిందని దాదాపు రెండు వేల గజాల స్థలంలో ఏర్పాటుచేయగా అప్పటి ఎమ్మెల్యే పి.జనార్దన్‌రెడ్డి నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే మాగంటిగోపినాథ్ వరకు మజీదులో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. తమ మజీదులో జరిగే అభివృద్ధిలను అడ్డుకునే ప్రయత్నంచేస్తే ఊరుకునేది లేదంటూ హెచ్చరించారు. మజీదు కమిటికి సంబందించిన లెక్కలను సమర్పించాలని డిమాండ్ చేశారు. చైర్మన్ అని చెప్పుకునే ఎమ్‌డి ఇస్తాక్ గుల్షానిపై బోరబండ పిఎస్‌లో ఫిర్యాదు చేశారు. ఈకార్యక్రమంలో అధ్యక్షులు కె యస్ మహబూబ్ భాషా, ఉపాధ్యక్షులు మహ్మద్ హాజీ, సెక్రటరీ సయ్యద్ యూసుఫ్, జాయింట్ సెక్రటరీ సయ్యద్ మన్నన్, కోశాదికారి మహ్మద్ గౌస్, ఎగ్జిక్యూటివ్ మెంబర్ మహ్మద్ మోయిన్ ఖాన్, అంజద్ ఆలీ, అబు సలీం, ఎమ్‌డి సద్దాం, ఎమ్‌డిహజాద్, సర్వర్, ముజాహేద్, తదితరులు పాల్గొన్నారు.

బోరబండ సైట్ 3 జామ మజీద్ ఇబ్రహీం గుల్షానిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ సయ్యద్ ముఖరమ్.

## పెన్షనర్ల పట్ల పక్షపాత వైఖరి విడనాడాలి

- స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్

**చిక్కడపల్లి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం పెన్షనర్ల పట్ల పక్షపాత వైఖరి విడనాడాలని అన్నారు. జనవరి నెలలో ఇవ్వాల్సిన ఒక విడత కరువు భత్యం ఆలస్యంగానైనా ప్రకటించిందు కదా అని సంతోషించాలా లేక ఇక మీకు నూతన వేతన సవరణ సంఘం సిఫారసులు వర్తించవని కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ వ్యతిరేక వైఖరి పట్ల వ్యవహరించిన తీరు పట్ల స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్, తెలంగాణా అధ్యక్షుడు ఏ. రాజేంద్రబాబు, ప్రధాన కార్యదర్శి ఎం.వి. నర్సింగ్ రావు, ఉపాధ్యక్షుడు వి. రామనోహర్, ఆర్థిక కార్యదర్శి బి. నర్సయ్య తీవ్రంగా విమర్శించారు. మంగళవారం బాగ్‌లింగంపల్లిలో విలేకరులతో మాట్లాడారు. 1-1-2026 కంటే ముందు పదవీ విరమణ పొందిన పెన్షనర్లు తర్వాత రిటైర్ కాబోతున్న పింఛనుదారులు వేరు వేదని కృత్రిమ వర్గీకరణ చెయ్యడం ఇదివరకే చాలా సందర్భాలలో భారత అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పులకు విరుద్ధమని కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబట్టారు. పి.ఆర్.సి. సూచించబోయే ప్రయోజనాలు ఎప్పటి నుండి అమలు చెయ్యాలో, ఎవరికి అమలు చెయ్యాలో నిర్ణయించే అధికారం పూర్తిగా ప్రభుత్వానిదేనని పేర్కొనడం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని ప్రభుత్వ నిర్ణయాన్ని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ పెన్షనర్ల ప్రయోజనాలకు హాని కలిగించే ఈ చట్టానికి తెలంగాణా ప్రభుత్వం తన అసమ్మతిని తెలియజేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

## దూద్‌బౌలిలో వైభవంగా శ్రీ రామ నవమి మహోత్సవాలు

**చార్మినార్,ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** పాతబస్తీ దూద్‌బౌలి ఉందాబజార్‌లోని వాసవి భవన్‌లో ఈ నెల 6వ తేదీన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నామని వాసవి భవనం అధ్యక్షులు దోరేటి ఆనంద్ గుప్త తెలిపారు. శ్రీ రామ నవమి సదర్భంగా ఆదివారం ఉదయం 9.గంటల 45 నిమిషాలకు వాసవి భవనంలో శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాన్ని జరుపుతున్నామని ,సాయంత్రం 6 గంటలకు వాసవి భవనం నుంచి శ్రీ సీతారాముల వారి ఊరేగింపు ప్రారంభమై పలు ప్రాంతాలలో కొనసాగిన అనంతరం తిరిగి మందిరానికి చేరుకుంటుందని ఆయన తెలియజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆనంద్ గుప్త విజ్ఞప్తి చేశారు.

## సెంట్రల్ జోన్ డిసిపిని కలిసిన శాంతి సంక్షేమ సంఘం ప్రతినిధులు

సెంట్రల్ జోన్ డిసిపి కె.శిల్పవల్లిని కలిసిన సెంట్రల్ జోన్ పీస్ అండ్ వెల్ఫేర్ కమిటి ప్రతినిధులు

## సంవిధాన్ అభియాన్‌ను విజయవంతం చేయాలి : ఎమ్మెల్యే శ్రీగణేష్

బోయిన్‌పల్లిలో సంవిధాన్ ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్, కాంగ్రెస్ కో-ఆర్డినేటర్ కల్వ సుజాత తదితరులు

**కంటోన్మెంట్,ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** దేశంలో బిజెపి అవలంబిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన జై బాపూ, జై బీమ్,జై సంవిధాన్ అబియాన్ కార్యక్రమాన్ని విజయం తం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు,అభిమానులు కలిసి కట్టుగా ఉద్యమించాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్, ఆర్యవైశ్య చైర్ పర్సన్ కల్వ సుజాతలు పిలుపునిచ్చారు. బుధవారం 1వ వార్డు బాపూ జీ నగర్‌లోని మహాత్మ గాంధీ విగ్రహం నుంచి బోయిన్‌పల్లి చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన ర్యాలీని వారు ప్రారం బించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి విధానాలు, దళిత వ్యతిరేక విధానాలను, అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మారు స్తామని అనడంతో అంబేద్కర్‌ను అవమానపర్చినట్లు ఉందన్నారు. భారత రాజ్యాంగ విలువలను చాటి చెప్పేందుకు జై బాపూ, జై బీమ్,జై సంవిధాన్ నినాదంతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నేతలు ముప్పిడి మధుకర్, పెద్దాల నర్సింహ్మ, చిర్ర బోయిన సంతోష్ యాదవ్,చి ర్రబోయిన వైష్ణవి, బద్రినాథ్ యాద వ్, ఆనంద్, బల్వంత్ రెడ్డి, నాగినేని సరిత, ధనలక్ష్మి పాల్గొన్నారు.

## విశ్వరావు పార్థివదేహానికి ఎమ్మెల్యే నివాళి

విశ్వేశ్వర రావు పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు

**కెపిహెచ్‌బి కాలనీ, ఏప్రిల్ 2, ప్రభాతవార్త:** కెపిహెచ్బి కాలనీ బిజెపి సీనియర్ నాయకులు బందా విశ్వేశ్వర రావు స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకుని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవ రం కృష్ణారావు కూకట్పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా ఆధ్వర్యంలో కెపిహెచ్బి కాలనీలో ఆయన నివాసానికి వెళ్లి వారి పార్థివదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మంచి వ్యక్తిత్వం గల బందా విశ్వేశ్వరావు మన మధ్యల లేకపోవడం బాధాకరమైన విషయమని కృష్ణారావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**విశ్వేశ్వరరావు అంతిమయాత్రలో జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ కుమార్...**

బీజేపీ సీనియర్ నాయకులు బందా విశ్వేశ్వర్ రావు అకాల మరణాన్ని చింతిస్తూ వారి అంతిమయాత్రా కార్యక్రమమున కూకట్‌పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ప్రేమ కుమార్ పాల్గొని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇచ్చి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. సంతాపం తెలిపిన వారిలో కూకట్‌పల్లి జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, పులగం సుబ్బు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే తలసానికి ఆహ్వాన పత్రిక అందజేత

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఆలయ ఈఓ జయంతి

**అడ్డగుట్ట,ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** ఈ నెల 6వ తేదీన నిర్వహించ తలపెట్టిన సీతారాముల కళా ్యాణ మహోత్సవాలకు హాజరు కావాలంటూ సనత్ నగర్ డివిజన్‌లోని పలు ఆలయాల అధికారులు బుధవారం మాజీ మంత్రి,సనత్ నగర్ ఎమ్మెల్యే కు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయాల పలు ఆలయాల ఈఓలు జయంతి, సత్యమూర్తి, బిఆర్ఎస్ నాయకులు రాజేశ్ గౌడ్, శ్రీనివాస్‌లు వెంకటేష్షన్ రాజు, మహేందర్ గౌడ్, అమృత, కౌశల్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఉచిత మంచినీటి పంపిణీ

,ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఉచిత మంచినీటి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ప్రిన్సిపాల్ పద్మావతి.

**బేగంపేట ఏప్రిల్ 2,ప్రభాతవార్త**

బేగంపేట ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా.కె.పద్మావ తి బుధవారం ఉచిత మంచినీటి పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాలం లో బాట సారుల దాహా ర్తి తీర్చడానికి మంచినీటి వితరణ కార్యక్రమానిన ప్రారంభించామన్నా రు.శ్రీసత్యసాయి సేవ ట్రస్ట్,సిద్ధత్వ ఛారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ఈ మంచి నీటి వితరణ కొనసాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల పరిక్షల నిర్వహణ అధికారిణి డా.పుష్పరెడ్డి,డా,అనీషరన్,ఎన్ఎస్ఎస్ పీ ఓ డా.వెంకటేశ్వర్లు,కళాశాల విధ్యార్థినులు పాల్గొన్నారు.

## బిజెఆర్ నగర్ కమ్యూనిటీ హాల్ పరిశీలించిన కోటా నీలిమా

బిజెఆర్ నగర్‌లో కమ్యూ ్యనిటీ హాల్ అన్నదానం కార ్యక్రమంలో పాల్గొన్న కోటా నీలిమా

**సంజీవరెడ్డి,నగర్ ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** అమీర్‌పేట్ డివిజన్ బిజెఆర్ నగర్ కమూ ్యనిటీ హాల్ మరమ్మత్తులు విజయవంతంగా పూర్తైయ్యాయి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ నిధుల నుండి రూ.12.50 లక్షలతో పనులకు మంజూరు చేయబడింది. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ కోటా నీలిమా ముఖ్య అతిథిగా పాల్గొని పునరుద్ధరించ బడిన హాల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సామాజి క, సాంస్కృతిక కార్యక్రమాలకు కమ్యూనిటీ హాల్స్ ఎంతగానో ఉపయో గపడుతాయన్నారు. వీటి అభివృద్ధికి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం అమీర్‌పేట కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రజలకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సినీగీత రచన కత్తిమీద సాములాంటిదే : వెలుదండ నిత్యానందరావు

**రవీంద్రభారతి, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** సినిమా పాటలు వ్రాయడం అనుకున్నంత సులువేమీ కాదని, ఒకవిధంగా కత్తిమీద సాములాంటిదేనని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య వెలుదండ నితానందరావు అన్నారు. వ్రాసే భాష సామాన్యునికీ అతిచేరువయ్యే సరళత్వం పాట రచనలో ఉండాలని, అప్పుడే అది జనాశక్తిని, జనాకా ర్షణను పొంది పదికాలాలపాటు శ్రోతల గుండెల్లో పది లంగా ఉంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభు త్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యం, యువకళా వాహిని నిర్వహణ, సారిపల్లి కొండలరావు సహకారంతో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో శ్రీ విశ్వావసు నామ ఉగాది పర్వదిన వేడుకలను పురస్క రించుకొని తెలుగు భాషా-సినీ సాహితీ ప్రభావం శీర్షికన సదస్సు; సినీ ప్రముఖుల పేరిట ఉగాది పుర స్కారాల ప్రదానోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నిత్యానందరావు విశిష్ట అతిథులు ఎస్వీ రామారావు, సంస్థ అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ తదితరులతో కలిసి జ్యోతిప్రకాసనంచేసి మాట్లాడుతూ సినీ పాటల రచయితలు సాహిత్యం, విశేష ప్రజ్ఞాపాటవాలు కలవారని కొనియాడారు. జాషువా, తాపీ ధర్మారావు, విశ్వనాథ సత్యనారాయణ వంటివారు గొప్ప సినిమా

ఉగాది పురస్కార గ్రహీతలతో నిత్యానందరావు, కొండలరావు, లక్ష్మీనారాయణ తదితర అతిథులు

రచయితలుగా ఉన్నా అచిరకాలం కొనసాగలేకపోయార ని, దేవులపల్లి కృష్ణశాస్త్రి, ఆరుద్ర, దాశరథి, శ్రీశ్రీ, సి.నారాయణరెడ్డి వంటివారు మాత్రమే సినీగీత రచయితలుగా స్థిరస్థానం ఏర్పరచుకున్నారని గుర్తుచేశా రు. అనంతరం నిత్యానందరావు సినీ ప్రముఖుల పేరిట ఉగాది పురస్కారాలను ప్రముఖ సినీగేయ రచయిత డా. సుద్దాల అశోక్‌తేజకు, సినీ సాహితీ పురస్కారం డా. ఓలేటి పార్వతీశం, డా. వి.వవి.రామారావు, డా. రాజేంద్రకుమార్, ఆకెళ్ళ శివప్రసాద్, ఎస్వీ రామారా వులను ఘనంగా సత్కరించి ప్రదానం చేసి శుభాభినం దనలు తెలిపారు. సభకు ముందుగా లంక లక్ష్మీనారా యణ స్వాగతం పలుకగా కొండలరావు అధ్యక్షోప న్యాసం కావించారు.

## పి.బి.రెడ్డి సేవలు మరువలేనివి : జంపనప్రతాప్

మెగా సంస్థ డైరెక్టర్ పి.బి.రెడ్డికి శ్రద్ధాంజలి ఘటిస్తున్న జంపనప్రతాప్

**కంటోన్మెంట్,ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** మెగా సంస్థ డైరెక్ట ర్ పి.బి.రెడ్డి సమాజానికి చేసిన సేవలు మరువలేనివని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. బోయిన్‌పల్లిలోని పవన్ విహార్ కాలనీలో నివాసం ఉంటున్న మెగా సంస్థ డైరెక్టర్ బిక్షపతి రెడ్డి ఆకస్మికంగా మృతి చెందారు. విఽషయం తెలుసుకున్న జంపన ప్రతాప్ బుధవారం ఆయన పార్థివ దేహానికి పు ష్పగుచ్ఛం అందజేసి నివాళులర్పించారు. ఈ సందర్భం గా జంపన మాట్లాడుతూ కంటోన్మెంట్ ప్రజలకు అత్యవ సర వైద్య సేవలు అందించేందుకు పి.బి.రెడ్డి అంబు లెన్స్ లు తన సొంత నిధులతో అందజేశారన్నారు.ఆయన మృ తి చెందడం సమాజానికి తీరనిలోటు ఏర్పడిందన్నారు.

## బోయిన్‌పల్లి మార్కెట్‌లో మౌలిక సదుపాయాలు మెరుగుపర్చేందుకు చర్యలు : చైర్మన్ ఆనంద్ బాబు

**కంటోన్మెంట్,ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** బోయిన్‌పల్లిలోని అంబేద్కర్ కూరగాయల మార్కెట్ యార్డులో రైతులు, వ్యాపారులకు,హమాలీలకు, మార్కె ట్ సిబ్బందికి మౌళిక సదుపాయాలు మెరుగుపర్చేం దుకు చర్యలు తీసుకుంటున్నామని మార్కెట్ చైర్మన్ రాగిరు ఆనంద్ బాబు గౌడ్ తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడు తూ మార్కెట్ యార్డులో రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీరు, టాయిలెట్స్ సమస్యలు అస్తవ్యస్థంగా ఉన్నాయని రైతులు,హమాలీలు ఆయన దృష్టికి తెచ్చా రు. తన దృష్టికి వచ్చిన సమస్యలను వీలైనంత త్వరలో పరి ష్కరిస్తామన్నారు. అదే విధంగా మార్కెట్ యార్డు లో అవినీతి అక్రమాలు, అసాంఘీక కార్యకలాపాలకు తావివ్వకుండా చర్యలు తీసుకుంటామన్నారు.అదే విధం గా మార్కెట్ యార్డులో సీసీ కెమరాలను ఏర్పాటు చే యడంతో పాటు సెక్యురిటీని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు సాయి చరణ్, రాజేందర్, పాషా, రాము పాల్గొన్నారు.

## మహా కుంభాభిషేక ఏర్పాట్ల పరిశీలన

ఆలయం వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న కార్పొరేటర్, అధికారులు

**కంటోన్మెంట్, ఏప్రిల్ 2 ప్రభాతవార్తః** శివాజీనగర్‌లో ఎంతో ప్రాముఖ్యత ఉన్న పెరుమాళ్ దేవాలయము 200 సంవత్సరాలు పూర్తి చేసుకుంటు న్న తరుణంలో ఏప్రిల్ 7 నుండి మహా కుంభాభిషేక పూజలు ప్రారంభమయ్యే సందర్భంగా ఆలయ ఈఓ సత్యమూర్తి, ఆలయ ప్రధాన అర్చకులు మహంకాళి ట్రాఫిక్ సిఐ ఉపాశంకర్, శానిటేషన్ విభాగం నుండి సూపర్వైజర్ స్థానిక జవాన్ అనిల్ కుమార్ జిహెచ్ ఎంసి ఏఈ చంద్రశేఖర్, ఫీల్డ్ ఆఫీసర్ హరి, హెచ్ఎం డబ్ల్యు ఎస్ఎస్‌బి అధికారి మనోహర్ గార్లతో కోఆర్డినేషన్ ఇన్స్పెక్షన్ పెట్టుకొని ఈ వారం రోజులు జరిగే పూజ కార్యక్రమాలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రణా ళికలు మీద చర్చించారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రికల్ ట్రాన్స్ఫార్మర్‌కి ఐరన్ ఫెన్సింగ్ వేయిచారు. ట్రాఫిక్‌ని కంట్రోల్ చేయడానికి సిఐతో పలుచోట్ల బారికేడ్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధికారులతో పాటు స్థానికులు, బిజెపి డివిజన్ అధ్యక్షుడు జితేంద్ర గుప్తా ప్రశాంత్ రఘు నర్సింగ్ రాహుల్ పాల్గొన్నారు.

## కంచ సెంట్రల్ యూనివర్సిటీ భూములను వేలం వేయకుండా యధాతథంగా ఉంచాలి

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న విమలక్క

**సైఫాబాద్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** సెంట్రల్ యూని వర్సిటి భూములను యధాతథంగా ఉంచాలని, వేలం వేయరాదని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య అధ్యక్షురాలు విమలక్క ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రపంచ పర్యావరణ సంస్థ అధ్యక్షుడు సి.హెచ్.భద్ర, పిడిఎస్‌యు నాయకుడు విజయ్‌తో కలిసి ఆమె మాట్లాడారు. గత 15 రోజులుగా సెంట్రల్ యూనివర్సిటి భూముల వేలం గురించి జరుగుతున్న పోరులో విద్యా వాతావరణం దెబ్బతిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం విశ్వవిద్యాల యాల భూములపై కన్ను వేసిందని, ప్రకృతి విధ్వంసం జరుగుతున్న నేపథ్యంలో ప్రజలు ఇలాంటి వేలాలను వ్యతిరేకించాలని, జీవ వైవిధ్యను రక్షించుకోవాలని వారు పిలుపునిచ్చారు. ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి భూముల్లో తిష్టవేసిన పోలీసులను వెనక్కి పిలవాలని, విద్యార్థులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు.

## ధన్వంతరి బాధితులను కాపాడాలి

**సైఫాబాద్, బసెంబరు 2 ప్రభాతవార్త:** ధన్వంతరి ఫౌండేషన్ ఇంటర్‌నేషనల్ పేరుతో ట్రస్ట్ ఏర్పాటు చేసి అధిక వడ్డీలతో కోట్లాది రూపాయల అందిస్తామని ప్రజల నుంచి పెట్టుబడులు సేకరించి మోసం చేసిన కమలాకర్‌శర్మ బెయిల్‌పై బయటకు వచ్చి తిరిగి ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నారని ధన్వంతరి బాధితుల ఫోరం కన్వీనర్ గిరిప్రసాద్‌శర్మ ఆరోపించారు. బుధవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కమలాకర్‌శర్మ ఆర్థిక నేరాలకు పాల్పడిన విషయాన్ని ఈ మేరకు సిసిఎస్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అంబ ర్‌పేటలో ఉన్న ధన్వంతరి కార్యాలయాన్ని సిసిఎస్ సిజ్ చేసినప్పుటికి సదరు శర్మ నడిపించడం చట్టవిరుద్ధమ న్నారు. గత ఏడాది 1400 కోట్ల అవినీతికి పాల్పడిన శర్మ, ఆయన సతీమణి జయత్రిలు జైలు నుంచి బయ టకు వచ్చిన తరువాత తెలంగాణ ప్రభుత్వానికి వంద కోట్లు ఇచ్చి కేసు నుంచి తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. తక్షణమే శర్మపైన పోలీ సులు కఠినంగా చర్యలు తీసుకోవాలని, బాధితులను కపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## విశ్వ విద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం శుభపరిణామం

**బేగంబజార్,ఏప్రిల్ 2ప్రభాతవార్త:** వీరనారి చాకలి ఐలమ్మపేరిట మహిళ విశ్వ విద్యాలయానికి పెట్టడంతో తెలంగాణ రాష్ట్రం పునీతం అయిందని ప్రొఫెసర్ కంచె ఐలయ్య అన్నారు.ఈసందర్భంగా రివల్యూషనరీ ఉమెన్ హెల్త్ ఆర్గనైజేషన్ ఆద్వర్యంలో విశ్వవిద్యాలయంలోని దర్బార్ హాల్‌లో వీరనారి చాకలి ఐలమ్మ జీవిత చరిత్ర ను ఆంగ్ల పద్య రూపంలో చిత్రికీరించిన ఫోటో ప్రో కంచె ఐలయ్య ఆవిష్కరించారు.దేశంలో మహిళ్ల పేర్లతో విశ్వ విద్యాలయాలు,కళాశాలలు చాల తక్కువగా ఉన్నా యన్నారు.ఈ నేపథ్యంలో ఈపేరు పెట్టడం శుభపరిణా మన్నారు.మహిళా విద్యాభివృద్ధికి,సాధికారతర కోసం దేశంలోనే తోలి ఉపాధ్యాయురాలిగా సేవలందించిన సవిత్రిబాయి పూలే పేరు ఏ విద్యాసంస్థలకు లేకపోవ డం బాధాకరమన్నారు.దేశం కోసం పని చేసిన వీర వనితల పేర్లను కళాశాలకు పేరు పెట్టాలని డిమాండ్ చేశారు.చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థినీ లు,కళాశాలు కీర్తి ప్రతిష్టలను అంతర్జాతీయ స్థాయిలో తీసుకువెళ్లాలన్నారు.సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ...పార్లమెంట్‌లో 50శాతం మహిళా సభ్యులు ఉన్నప్పుడే మహిళా సాధికారత సా ధ్యమన్నారు.యూనివర్సిటి వైస్ చాన్సలర్ సూర్య ధనుంజయ్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మపేరు పెట్టడం అభినందనీయమన్నారు.దీనికి తొలివైస్ చాన్సలర్‌గా తాను ఉండటం అదృష్టంగా భావి స్తున్నానన్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహిళా విశ్వ విద్యాలయం అభివృద్ధికి కోసం కోట్ల రూపాయలు కేటా యించినట్లు చెప్పారు.సీనిగేయ రచయిత సుద్దాల అశోక్ తేజ చాకలి ఐలమ్మ జీవిత చరిత్రను పాట రూపంలో తన గాత్రం చేశారు.

## 6న శ్రీసీతారాములు కళ్యాణ మహోత్సవం

ప్రత్యేక అలంకరణలో శ్రీవీరహనుమాన్ దేవాలయంలోని సీతారామ స్వామి.

**బేగంపేట ఏప్రిల్ 2,ప్రభాతవార్త**

సికింద్రాబాద్ ఎస్పీరోడ్డు శ్రీవీరహనుమాన్ దేవాలయం లో ఈ నెల 6వ తేదీన శ్రీసీతారాముల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈ .ఓ యం.శ్రీనివాసశర్మ తెలియజేసారు.దీనికి సంబంధి చిన వివరాలను బుధవారం ఏర్పాటు చేసిన విలేఖ రుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 6వతేదీన ఉదయం గం 10.30నిలకు రాముల వారి కళ్యాణమహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిం చేలా ఆలయంలో ప్రత్యేకమైన ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.వందలాది మంది భక్తులు వచ్చినప్పటికి ఎలాంటి ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు ఆయన తెలియజేసారు.ముఖ్యంగా వేసవి కాలం కావ డంతో మంచినీటి సౌకర్యం ఉదయం నుంచి అందుబా టులో ఉంచుతామన్నారు.కళ్యాణ రుసుం 516రూపా యలు చెల్లించాలన్నారు.కళ్యాణం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

**ఈనెల 12వతేదీన హనుమాన్ విజయోత్సవం....**

ఈనెల 12వతేదీన శనివారం శ్రీహనుమాన్ విజయోత్స వం ఉంటుందన్నారు.ఆ రోజున దేవాలయంలో ప్రత్యేక పూజలు ఉంటాయన్నారు.ఉదయం గం 4లకు సుప్రభా త సేవ,4.30నిల 6గలకు వరకు హోమం,సామూహిక అభిషేకం ఉంటాయన్నారు.6నుంచి 6.30నిల వరకు అన్నపూజా 6.30నిమిషాల నుంచి 7.30నిల సింధూ ర అలంకారం హరతి,మహనివేదన మంత్రపుష్పం కా ర్యక్రమాలు ఉంటాయన్నారు.

## చికిత్స పొందుతూ యువకుడి అదృశ్యం

**సికింద్రాబాద్, ఏప్రిల్ 2 ప్రభాతవార్తః** గాంధీ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఓ యువకుడు అదృశ్యమయ్యాడు. చిలకలగూడ హెడ్‌కానిస్టెబుల్ రామయ్య తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్‌నగర్ జిల్లా దన్వాడ మండలం రాకొండ గ్రామనికి చెందిన బి.నాగరాలు (21) కల్లికల్లుకు అలవాటు పడ్డాడు. పిచ్చిపిచ్చిగా ప్రవర్తి స్తుండడంతో పాటు అనారోగ్య కారణంగా మార్చి 21న చికిత్స నిమిత్తం సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో చేర్చా రు. చికిత్స పొందుతూ ఆస్పత్రి నుంచి గతనెల 22న అదృశ్యమయ్యాడు. ఆస్పత్రి పరిసర ప్రాంతాలలో పా టు సొతూరులో, తెలిసిన వారిని, బంధువులను ఆరా తీసిప్పటికి ఎలాంటి ఫలితం లేకపోవడంతో చిలకల గూడ పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసు కొని దర్యాప్తు జరపుతున్నారు.

## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ పాదయాత్ర..

**నిజాంపేట్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 7,8,9 డివిజన్లలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి, కుత్బుల్లాపూర్ కోఆర్డినేటర్ ఉజ్మా షాకీర్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సా రెడ్డి భూపతి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమం అని, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటికి ప్రజల వద్దకు వెళ్లి స్వాతంత్ర పోరాటంలో కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని, అదేవిధం గా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు అందించిన అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేయాలని సూచించారు. అదే విధంగా దేశంలో బిజెపి ప్రభుత్వం ఏ విధంగా రాజ్యాంగాన్ని అవమానిస్తూ కించపరుస్తూ వ్యవస్థల న్నింటిని నిర్వీర్యం చేస్తూ, ఆప్రజాస్వామిక నిర్ణయాలు తీసు కుంటున్న బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిం చాలని తెలిపారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఈ

పాదయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

కార్యక్రమంలో పాల్గొని పార్టీ ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాలని అన్నారు. ప్రతి ఒక్కరు పని చేయాలని కార్యక్రమా ల ద్వారా ప్రజలకు ప్రభుత్వానికి మధ్య ఉన్న దూరాన్ని తగ్గిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకోవడానికి మనం చేసిన పనులను ప్రజలకు వివరించడానికి ఉపయోగపడుతుందని, తద్వారా రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నగేష్ చారి, మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ జీవన్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కడియాల ఇందిర, మధుసూదన్ రెడ్డి, సురేష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, చౌదరి, ప్రవీణ్, కుమార్ యాదవ్, సురేష్ యాదవ్, జగన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బివిఆర్ఐటిలో సినర్జియా 2025 ప్రారంభం..

**నిజాంపేట్, ఏప్రిల్ 2, ప్రభాతవార్త**

బాచుపల్లిలో ఉన్న బీవీఆర్ఐటీ హైదరాబాద్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఫర్ ఉమెన్ తమ సాంకేతిక సాంస్కృతిక మహో త్సవం సినర్జియా 2025ని బుధవారం ఘనంగా ప్రారంభిం చారు. దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు ఈ వేడుకలో జరిగిన వివిధ సాంకేతిక, సాంస్కృతిక పోటీలలో పాల్గొన్నారు. ఈ ఈవెంట్‌లో సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలేజ్ ప్రిన్సిపాల్ డా. కె.వి.ఎన్. సునిత మాట్లాడుతూ తొలిసారి ఈ కార్యక్రమాన్ని మూడు రోజులపా టు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో నూతన సాంకేతిక తలకు సంబంధించిన అనేక పోటీలు జరుగుతున్నాయని, ఈ పోటీలు విద్యార్థులను ఆలోచించేందుకు, విశ్లేషించేందుకు, ప్రస్తుత ప్రపంచ సమస్యలకు పరిష్కారాలను కనుగొనేందుకు సహాయపడతాయని తెలిపారు. కళాశాల విద్యార్థులకు ఎల్లప్పు డూ కొత్త సాంకేతికతలను నేర్చుకునే అవకాశం కల్పిస్తూ, తమ ను తాము అభివృద్ధి చేసుకునే వాతావరణాన్ని అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన యానీ విజయ మహిళా విద్యార్థులు ప్రతి సమస్యను ఒక అవకాశంగా తీసుకుని దానికి పరిష్కారాలు కనుగొనాలని సలహా ఇచ్చారు. సినెర్జియా కన్వీనర్ డా. మాల

సమావేశంలో మాట్లాడుతున్న వక్తలు

తి మాట్లాడుతూ విద్యాసంస్థల్లో ఇటువంటి సాంకేతిక సాంస్క ృతిక మహోత్సవాల ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థుల వ్యవహారాల మండలి అధ్యక్షురాలు ఖ్యాతి ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను తెలియజేశారు. ఈ మూడు రోజుల కార్యక్రమంలో మ

## మహిళల అభ్యుదయానికి అందరూ కృషి చేయాలి

### -సినీ దర్శక నిర్మాత గీతా భాస్కర్

విద్యార్థులకు జ్ఞాపికలను అందజేస్తున్న కళాశాల కార్యదర్శి డాక్టర్ శ్యాంసుందర్ రెడ్డి, సినీ దర్శక నిర్మాత గీతా భాస్కర్ తదితరులు

**మలక్ పేట ,ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** మహిళల అభ్యుదయానికి అందరూ కృషి చేయాలని సినీ దర్శక నిర్మాత గీత భాస్కర్ పేర్కొన్నారు. కనీసం మహిళా కళాశాల వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సినీ దర్శక, నిర్మాత గీతా భాస్కర్, విశిష్ట అతిథిగా శ్రీనివాసులు నాయుడు విచ్చేసి కళాశాల సెక్రటరీ డాక్టర్ శ్యాంసుందర్ రెడ్డి, ప్రిన్సిపల్ రాజా వల్లీ లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల ఆర్థిక సాధికారతను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. అంకితభావంతో పనిచేయడం వల్ల విజయం సిద్ధిస్తుందని తెలిపారు. అమ్మాయిలు సాధించుకున్న విజయాన్ని అభినందించాలని కోరారు. 50 శాతం సీట్లు అమ్మాయిల కోసం ఉన్నాయని వివరించారు. అమ్మాయిలు అందరూ ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని పేర్కొన్నారు. అదే విధంగా పలు విభాగాలలో విజయం సాధించిన అమ్మాయిలకు వారు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## పండుగలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి

### -మాజీ హోంమంత్రి మహమూద్ అలీ

మాజీ హోంమంత్రి మహమూద్ అలీని కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నా హయత్ హుస్సేన్ హబీబ్, చిత్రంలో ఆజాం అలీ , లాయక్ అలీ తదితరులు

**మలక్ పేట,ఏప్రిల్ 2 , ప్రభాతవార్త:** పండుగలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని మాజీ హోం మంత్రి మహమూద్ అలీ పేర్కొన్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని చావుని డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు హయ్యత్ హుస్సేన్ హబీబ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కలిసి అజంపురా లో ఉన్న మహమ్మద్ అలీ నివాసానికి తరలివెళ్లి ఆయనకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీక గా నిందిస్తుందని తెలిపారు. చావుని డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు హయ్యత్ హుస్సేన్ హబీబ్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆజం అలీ , మలక్ పేట నియోజకవర్గం బి ఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి లాయక్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్సీ

ఎమ్మెల్సీ బాల్మూర్ వెంకట్‌ను సన్మానిస్తున్న ఎన్ఎస్ యుఐ నాయకులు సోహెల్ తదితరులు

**మలక్ పేట ,ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఎమ్మెల్సీ బాల్మూర్ వెంకట్ పేర్కొన్నారు. సలీంనగర్ లోని ఎన్ ఎస్ యుఐ నాయకులు సోహెల్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ఈద్ మిలాప్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి సోహెల్ తదితరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పండుగలు మతసామరస్యాన్ని పెంపొందించడంతోపాటు ఆప్యాయత, అనురాగాలను పెంపొందిస్తాయని తెలిపారు. అనంతరం సోహెల్ ఎమ్మెల్సీ బాల్మూర్ వెంకట్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 3 నుండి సీతారమచంద్రస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు

బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ ప్రతినిధులు.

**వనస్థలిపురం ఏప్రిల్ 2, ప్రభాతవార్త :** వనస్థలిపురం, హిల్ కాలనీలో గల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఈ నెల 3 గురువారం నుండి 8 వ తేదీ మంగళవారం వరకు స్వామి వారి. 27 వ బ్రహ్మోత్సవాల ను అత్యంత వైభవంగా వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు లక్ష్మారావు,ప్రధాన కార్యదర్శి చింతల రవికుమార్ ,పి.శ్రీధర్ రావు,భవాని ప్రమోద్ కుమార్ లు తెలిపారు. బుధవారం ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ 3 న సుబ్రభాత సేవ,108 కలశములచే స్వామి వారికి క్షీరాభిషేకం, లక్ష్య పుష్పార్చన తదితర పూజ కార్యక్రమాలు ప్రతినిత్యం నిర్వహించబడతాయని,ఈనెల 6 న శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణము అన్నదాన కార్యక్రమం,సాయంత్రం గరుడవాహన సేవ తిరువీధి ఊరేగింపు తదితర పూజా కార్యక్రమాలు ఉంటాయని, స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి తో పాటు ముఖ్యులు రాము ల వారి కల్యాణంలో పాల్గొంటారన్నారు. భక్తులు అధిక సంఖ్య లో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులుకాగలరని కోరారు. ఈ సమావేశంలో కార్యవర్గ సభ్యులు బీరం బద్రీనాథ్,తడకమల్ల విజయకుమార్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే పేదల సంక్షేమం

**హయత్‌నగర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** సామాన్య ప్రజలకు సైతం సన్నబియ్యం అందించడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ వైస్‌ఛైర్మన్ సిహెచ్.భాస్కర్‌చారి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని బుధవారం ఆయన గండిచెరువు గ్రామంలో ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతిగా వ్యవహరిస్తోందని, ప్రభు త్వ సంక్షేమ పథకాలు పేదలకు అందేలా చర్యలు తీసుకుంటోందన్నారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఇంద్రసేనారెడ్డి, డైరెక్టర్ జక్క కృష్ణారెడ్డి, సెక్రటరీ రాజశేఖర్‌రెడ్డి, నాయకులు కొండల్‌గౌడ్, శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను విమర్శించే నైతిక హక్కు కార్పొరేటర్‌కు లేదు : జిట్టా, చింతల

**వనస్థలిపురం ఏప్రిల్.2, ప్రభాతవార్త :** ఎల్. బి.నగర్ ఎమ్మెల్యే గా మూడు పర్యాయాలు పనిచేసి, కోట్లాది రూపాయల తో అభివృద్ధి పనులు చేసిన ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ని విమర్శించే స్థాయి నీది కాదని ,మాజీ కార్పోరేట్ జిట్టా రాజశేఖర్ రెడ్డి,డివిజన్ బి.ఆర్. ఎస్ అధ్యక్షుడు చింతల రవికుమార్ లు వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి కి హితవుపలికారు. ఎఫ్.సి.ఐ. కాలనీలో డ్రైనేజీ పనుల ప్రోటోకాల్ విషయంలో ఎమ్మెల్యే పై కార్పొరేటర్ వెంకటేశ్వర రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. వనస్థలిపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం వనస్థలిపురంలో అభివృద్ధి పనుల శంకుస్థాపన, ప్రారంభోత్సవాల గురించి ఎమ్మెల్యే పి.ఏ.నీకు ఫోన్ చేసి చెప్పిన మాట,వాస్తవమా,కాదా ఒక్క సారి ఆత్మ విమర్శ చేసుకోవాలను కార్పొరేటర్ రాగులకు సూచించారు. పి.ఏ.సమాచారం ఇవ్వలేదంటే నీవు గుడిలో ప్రమాణం చేయడానికి సిద్ధమా అని సవాల్ విసిరారు. నిధులు మంజూరు చేయించానని చెపుతున్న నీవు 4 సంవత్సరాలుగా ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి పనులలో వచ్చి పాల్గొన లేదా ఒకసారి గుర్తు చేసుకోయివాలన్నారు. అభివృద్ధి విషయంలో

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిట్టా రాజశేఖర్ రెడ్డి, చింతల రవి కుమార్

నీ ఇంటి ముందుకు వస్తాము చర్చకు సిద్ధమా అని సవాలు విసిరారు. ప్రజలు గననిస్తున్నారని,తీరు మార్చుకోకపోతే రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు.మరో సారి ఎమ్మెల్యే పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని తగిన బుద్ధి చెపుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు మిట్టా రామ్మోహన్, రాంబాబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో ఘనంగా సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి వేడుకలు

చిలుకానగర్‌లో జరిగిన సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకల్లో పాల్గొన్న నెర్థం భాస్కర్‌గౌడ్, సత్యరాజ్ గౌడ్ తదితరులు

**ఉప్పల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. చిలుకానగర్ లో సర్వాయి పాపన్నసేన నేతలు నెర్థం భాస్కర్‌గౌడ్, గజ్జెల సత్యరాజ్‌గౌడ్, బి.నవీన్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తలెంగాణ రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు రంగు బాలలక్ష్మి, బోడుప్పల్ మాజీ డిప్యూటి మేయర్ కొత్త స్రవంతి కిషోర్‌గౌడ్ ముఖ్య అతిథులుగా విచ్చేసి సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చేసిన సేవలు మరువలేనివన్నారు. తెలంగాణ ప్రజల సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు గోపు సదానంద్, గోనె శ్రీకాంత్ ముదిరాజ్, దత్త సాయి, తెలంగాణ సంపత్, ఉపేందర్‌గౌడ్, జి.అంజయ్య గౌడ్, సోమన్నగౌడ్, సాయిగౌడ్, మల్లం సురేష్‌గౌడ్, ఉపేందర్, వంగ రాజు, అశోక్‌చారి, కటకం రాజేష్, హేమలత, జహంగీర్‌గౌడ్, సకినాల ప్రసాద్, హమీద్; సుధాకర్, కేశవ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### రామంతాపూర్‌లో..

రామంతాపూర్‌లో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రామంతాపూర్ గౌడ సంఘం సీనియర్ నేతలు వేముల కొండ వెంకన్నగౌడ్, బిజెపి సీనియర్ నేత గడ్డం సాయి కిరణ్, గౌడ సంఘం సభ్యులు మల్లం మల్లేష్‌గౌడ్, గోద శంకరయ్యగౌడ్, పూజారి సోమయ్య, పి.అనిల్‌గౌడ్, బొండయ్యగౌడ్, యాదగిరిగౌడ్, సూదగోని మల్లేష్‌గౌడ్, భరత్ గౌడ్, మహేష్‌గౌడ్, పలువురు కాలనీ నేతలు పాల్గొన్నారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ బహుజనుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేశారని కొనియాడారు. రాజ్యాధికారం కోసం బిసిలు ఉద్యమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువు

### -బిజెపి మహిళామోర్చా అధ్యక్షురాలు శిల్పారెడ్డి

అత్యాచార బాధితురాలు జర్మన్ యువతిని పరామర్శించిన శిల్పారెడ్డి తదితరులు

**సరూర్‌నగర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మహిళల భద్రత కోసం ప్రభుత్వం పకడ్బందీ చర్యలు చేపట్టాలని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి డిమాండ్ చేశారు. పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో అత్యాచారానికి గురైన జర్మనీ యువతిని ఆమె మంగళవారం సాయంత్రం మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందెల శ్రీరాములు యాదవ్ తదితరులతో కలిసి పరామర్శించారు. మీర్‌పేట్ కార్పొరేషన్‌లోని మిథిలానగర్‌లో సే న్హితుని ఇంట్లో ఉన్న బాధితురాలిని పరామర్శించిన అనంతరం ఆమె మాట్లాడుతూ ఇటీవల నుండి వరుసగా జరుగుతున్న సంఘటనలను గమనిస్తే రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలపై జరుగుతున్న అకృత్యాలను బిజెపి మహిళామోర్చా ఖండిస్తున్నదని ఆమె స్పష్టం చేశారు. జర్మనీ మహిళపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడికి కఠిన శిక్ష పడేటట్లు ప్రభుత్వం చూడాలని ఆమె డిమాండ్ చేశారు. అదే విధంగా రాష్ట్రంలో మహిళల భద్రత కోసం సిసి కెమెరాల నిఘా వ్యవస్థను బలోపేతం చేసి ప్రత్యేక టాస్స్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఎడ్ల మల్లేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం: సామిడి గోపాల్‌రెడ్డి

సన్నబియ్యం అందజేస్తున్న సామిడి గోపాల్‌రెడ్డి

**సరూర్‌నగర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** పేదల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వమని టిపిసిసి ప్రచార కమిటీ సభ్యుడు సామిడి గోపాల్‌రెడ్డి అన్నారు. మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కెఎల్ఆర్ ఆదేశాల మేరకు మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని రేషన్ షాపులను తెలంగాణ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి సామిడి చరణ్‌రెడ్డి, ఇందిరమ్మ కమిటీ నాయకులు ఎరుకల రవిగౌడ్, పన్నాల సురేష్, ఏనుగుల రవి, పరమేష్ యాదవ్, తిరుపతయ్య, కృష్ణ తదితరులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఉచిత సన్న బియ్యాన్ని ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యాదిరెడ్డి, దినేష్, సత్తయ్య, సుధీర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి: డిసిసి సునీతారెడ్డి

రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇస్తున్న డిసిపి సునీతారెడ్డి

**సరూర్‌నగర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** రౌడీషీటర్లు ఎలాంటి నేరాలకు పాల్పడకుండా సత్ప్రవర్తనలతో మెలగాలని మహేశ్వరం జోన్ డిసిసి సునీతారెడ్డి సూచించారు. బుధవారం ఆమె బాలాపూర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రౌడీషీటర్లుగా ఉన్న వారు ఎలాంటి నేరాల్లో భాగస్వాములు కావద్దనీ ఒక వేళ నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదే విధంగా ఆమె పోలీసులకు కూడా పలు సూచనలు చేశారు. స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు సదా అ ప్రమత్తంగా ఉండాలనీ పాత నేరస్తులు, రౌడీషీటర్ల కదలికలపై నిఘా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహేశ్ వరం ఎసిపి లక్ష్మీకాంత్‌రెడ్డి, బాలాపూర్ ఇన్స్‌పెక్టర్ సుధాకర్, పలువురు ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.

## అర్హులైన పేదలకు సన్నబియ్యం : కార్పొరేటర్ శ్రీవాణి

రామంతాపూర్‌లో పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి తదితరులు

**ఉప్పల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** ప్రతి పేద కుటుంబానికి సన్న బియ్యం అందించే విధంగా కేంద్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటుందని రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం రామంతాపూర్ డివిజన్ ఆర్టీసీ కాలనీలో పేదలకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోనే పేదలకు సన్న బియ్యం అందజేస్తున్నారని, అర్హులైన పేదలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నేతలు బండారు వెంకట్రావ్, ఎం.జగదీష్, రేవు నరసింహా, డివిజన్ అధ్యక్షుడు వంగాల సంతోష్‌గుప్త, కార్యదర్శులు సంకూరి కుమారస్వామి, నారాయణదాసు, నగేష్‌గుప్త, ఎ.నిరంజన్ గౌడ్, దయానందరెడ్డి, తుమ్మలి రవి, అంజయ్య, లింగం, సుధాకర్, తిరుపతయ్య, శ్రీనివాస్, వీణ పాల్గొన్నారు.

## ఢిల్లీ ధర్నాకు తరలిన కాంగ్రెస్ నేతలు

ధర్నాలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**ఎల్.బి.నగర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** బలహీన వర్గాలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించడానికి రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా పోరాడాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్‌రెడ్డి ఆదేశాల మేరకు ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన బీసీల పోరు గర్జన మహాధర్నాకు మహేశ్వరం నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ధనరాజుగౌడ్, పందుల వెంకటేష్‌గౌడ్, మేదరి అజయ్‌కుమార్, ఊట రాజు, రాఘవ, చేగురి రమేష్, శివ, తోట శ్రీనివాస్, మహేష్ యాదవ్, జితేందర్‌గౌడ్, సతీష్ పాల్గొన్నారు.

## ఉప్పల్ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలి : సిపిఐ

**ఉప్పల్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త :** ఉప్పల్ చౌరస్తాలో ట్రాఫిక్ సమస్య పరిష్కరించాలని భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ) ఉప్పల్ నియోజకవర్గం నేతలు విన్నవించారు. ఈ సందర్భంగా బుధవారం మల్కాజిగిరి ట్రాఫిక్ డిసిపి మల్లారెడ్డికి వినతి పత్రం అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. ప్రతి రోజు వందలాది బస్సులు ఆగడం వల్ల నిత్యం రోడ్డు ద్వారా ప్రయాణం చేసే వారు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ట్రాఫిక్ పోలీసులు, పాలన యంత్రాంగం సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. దీనిపై అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా ఉప్పల్ క్రికెట్ స్టేడియంలో బ్లాక్ టిక్కెట్ల వ్యవహారాన్ని అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.ధర్మేంద్ర, జిల్లా కార్యదర్శి సత్యప్రసాద్, ఉప్పల్ మండల కార్యవర్గ సభ్యులు జంగారెడ్డి, రాజేంద్ర ప్రసాద్, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-1 టాపర్ కృతికకు బిసి నేతల సన్మానం

**సరూర్‌నగర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** గ్రూప్-1 పరీక్షలో రా ష్ట్ర స్థాయిలో టాప్ 5 ర్యాంకు సాధించిన సిద్దాల కృతికను మహేశ్వరం నియోజకవర్గ బిసి సీనియర్ నాయకుడు నిమ్మల నరేందర్‌గౌడ్ అభినందించారు. బుధవారం జిల్లెలగూడలోని కృతిక నివాసానికి వచ్చిన ఆయన కృతికను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అదే విధంగా కూతురును ప్రోత్సహించిన సరూర్‌నగర్ మాజీ ఎంపిపి సిద్దాల లావణ్య, మాజీ వార్డు మెంబర్ సిద్దాల బీరప్ప దంపతులను అభినందించారు. నరేందర్‌గౌడ్‌తో పాటు సిలే ్వ రి సాంబశివ, ఎరుకల రవిగౌడ్, సుర్విలత శేఖర్‌గౌడ్ తది తరులు కూడా కృతికకు శుభాకాంక్షలు తెలిపారు.

## వేసవిలో చలివేంద్రాలు ఎంతో ఉపయోగం

### -ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి

చలివేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి ఏప్రిల్2,ప్రభాతవార్త :** వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ ఎన్. జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో మల్కాజ్గిరి చౌరస్తా, డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాలను ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి ప్రారంభించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో చలివేంద్రాలు ప్రారంభించడం అభినందనీయమన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు బద్ధం పరశురాం రెడ్డి, రావుల అంజయ్య, జేపీసీ వెంకన్న, ఖలీల్, శ్రీనివాస్ గౌడ్ చిన్న యాదవ్ గంగాధర్ కృష్ణ, జనార్ధన్ కోటేష్ మధు గౌడ్ శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## గెలుపోటములు క్రీడా స్ఫూర్తితో తీసుకోవాలి

### -బ్యాడ్మింటన్ మాజీ ఇంటర్నేషనల్ కోచ్ భాస్కర్ బాబు

**నేరేడ్ మెట్, ఏప్రిల్ 2,ప్రభాతవార్త :** క్రీడాకారులు గెలుపు ఓటములు క్రీడా స్ఫూర్తితో తీసుకున్నప్పుడే క్రీడల్లో రాణిస్తారని మాజీ ఇంటర్నేషనల్ బ్యాట్మింటన్ కోచ్ భాస్కర్ బాబు పేర్కొన్నారు. అకాడమీ నిర్వాహకులు పిల్లలమర్రి రమేష్, రఘు ఆధ్వర్యంలో బుధవారం నాగోల్ లోని భాస్కర్ బాబు ఆర్ త్రి బ్యాడ్మింటన్ అకాడమీని భాస్కర్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపు ఓటములు సమానంగా తీసుకున్నప్పుడే వారు మరింతగా క్రీడల్లో రాణిస్తారని అన్నారు. అలాగే క్రీడలతో పాటు చదువులో రాణించినప్పుడు ఉన్నత స్థాయికి చేరుకుంటారన్నారు. ఈ కంప్యూటర్ యుగంలో తల్లిదండ్రులు తమ పిల్లలని సెల్ఫోన్లకు అంకితం కాకుండా క్రీడా మైదానానికి ఉదయం, సాయంత్రం పంపుతూ ఇష్టమైన క్రీడల్లో తప్పని సరి పాల్గొనేలా చూస్తూ తమ పిల్లలు ఆరోగ్యవంతులుగా రాణిస్తారని తెలిపారు. అనంతరం అర్చకులు క్రీడాకారులకు ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు .

## ఘనంగా భూదేవి అమ్మవారి వార్షికోత్సవ వేడుకలు



అమ్మ వారికి పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి.

**వనస్థలిపురం. ఏప్రిల్.2.ప్రభాతవార్త :** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గాంధీ నగర్ సౌత్ కాలనీ శ్రీశ్రీశ్రీ భూలక్ష్మీ దేవి శ్రీ గణపతి స్వామి శ్రీ వేణుగోపాల స్వామి వార్ల ఆలయ 6వ వార్షిక బ్రహ్మోత్సవాలలో బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆ భగవంతుని దివ్య ఆశీస్సులను పొందారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కృష్ణారెడ్డి,పార్టీ బిజెవైఎం కార్యదర్శి సురేష్ కుమార్ మరియు తదితరులు ఉన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణకు కృషి

వాసవి పూజలో పాల్గొన్న ప్రతినిధులు

**ఎల్.బి.నగర్, ఏప్రిల్ 2 ప్రభాతవార్త:** తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండుగ సందర్భంగా హైదరాబాద్ వైశ్య యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొత్తపేట అష్టలక్ష్మి ఆలయంలో శ్రీవిశ్వావసు నామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ వైశ్య యూత్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు దండు రాజు, అష్టలక్ష్మి ఆలయ చైర్మన్ సురేష్‌కుమార్ సోమ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మ ప్రచారం సాంస్కృతిక పరిరక్షణ, వైదిక విజ్ఞానాన్ని, సనాతన సాంప్రదాయాలను భావి తరాలకు అందించాలనే కాంక్షతో కృషి చేస్తున్న హైదరాబ